మహబూబ్‌నగర్ వార్త
నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల / నారాయణపేట



# ప్రతిపాదనలు.. ఆమోదం

- ◆ పాలమూరు అభివృద్ధిపై ఎంపీ అరుణమ్మ ఫోకస్
- ◆ ఎప్పటికప్పుడు కేంద్రం దృష్టికి రైల్వే సమస్యలు
- ◆ పలుప్రతిపాదనలకు గ్రీన్ సిగ్నల్
- ◆ తనదైన మార్క్ పాలన సాగిస్తున్న జేజమ్మ
- ◆ కేంద్రం నుంచి ఫుల్ సపోర్ట్






**మహబూబ్‌నగర్ బ్యూరో, నవంబర్ 15,ప్రభాతవార్త:** పాలమూరు అభివృద్ధిపై అరుణమ్మ ప్రత్యేక దృష్టి సారించారు.ఎన్నికలకు ముందు ప్రజల నుంచి స్వీకరించిన, తాను గుర్తించిన సమస్యల పరిష్కారానికి నడుం బిగించారు.అవకాశం ఉన్నప్పుడల్లా కేంద్రం దృష్టికి సమస్యలు తీసుకెళ్తూ. .ప్రతిపాదనలు పంపిస్తూ నిత్యం ఫాలోఅప్ చేస్తూ అవసరమైన నిధులు సేకరణలో సక్సెస్ అవుతున్నారు.ఇప్పటికే నవోదయ విద్యాలయం,పాలమూరువిశ్వవిద్యాలయానికి సుమారు రూ.100 కోట్ల నిధులు మంజూరులో, కృష్ణా వికారాబాద్ రైల్వే లైన్ లాంటి ఎన్నో భారీ ప్రాజెక్టుల అమలులో ఎంపీపాత్ర ఎనలేనిది. వీటితో పాటుపదుల సంఖ్యలో రైల్వే అండర్ పాస్‌లు, రైల్వే ఓవర్ బ్రిడ్జిలకు ఎన్నో ప్రతిపాదనలు పంపగా చాలా వరకు ఆమోదం తెలుపగా, మరికొన్ని ఆమోద దశలో ఉన్నాయి.

**ప్రతిపాదనలు..పరిష్కారం :** పాలమూరు ప్రగతిలో ఎంపీ డీకే.అరుణమ్మ తనదైన మార్క్ పాలన సాగిస్తున్నారు. తన దృష్టికి వచ్చిన ప్రతి సమస్యను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్తూ పరిష్కరిస్తున్నారు. తాజాగా ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా పరిధిలోని గద్వాల స్టేషన్లో పలు రైళ్ల నిలుపుదల, ఫుటోవర్ బ్రిడ్జ్ నిర్మాణం, వీఐపీ లాంజ్ ఏర్పాటు, దేవరకద్ర నియోజకవర్గంలోని కురుమూర్తి స్టేషన్ లో ప్లాట్ పామ్ ఎత్తు పెంపు, మరికల్ మండలం పెద్దచింతకుంట పరిధిలోని (ఆర్‌యూబీ- 202)వద్ద రోడ్డు మరమ్మతులతోపాటు, వంటి ప్రతిపానదనలు ఎంపీ అరుణమ్మ ప్రత్తిపాదనలకు పచ్చజెండా ఊపిన దక్షిణ మధ్య రైల్వేశాఖ అధికారులు

**ఆమోదించిన ప్రతిపాదనలు ఇవే..**

- గద్వాల స్టేషన్‌లో రైళ్ల స్టాపింగ్ ఇవీ రైళ్ల వివరాలు..

1. (ట్రైన్ నెంబర్ 17022 వ్యాస్ కో హైదరాబాద్) ఎక్స్‌ప్రెస్
2. (ట్రైన్ నెంబర్ 12976 జైపూర్ మైసూర్) ఎక్స్ ప్రెస్ ఆపాలని కోరుతూ ఎంపీ డీకే.అరుణమ్మ పంపిన ప్రతిపాదనలకు పరిగణలోకి తీసుకున్న రైల్వేశాఖ అధికారులు.
3. అలాగే అమృత్ స్టేషన్ల అభివృద్ధిలో భాగంగా గద్వాల రైల్వేస్టేషన్ లో వీఐపీ లాంజ్ కూడా ఏర్పాటు చేయబోతున్నట్లు తెలిపారు
4. శ్రీనగర్ రాయచూర్ మరియూ సికింద్రాబాద్ డోన్ స్టేషన్ల మధ్య రైళ్ల రాకపోకలకు అనుగుణంగా గద్వాలలోని ఎల్‌సీ నెంబర్ 98 వద్ద (ఆర్‌వోబీ) రైల్వే ఓవర్ బ్రిడ్జ్ మంజూరు
5. గద్వాల రైల్వేస్టేషన్ లో ఎంక్వైరీ కౌంటర్ ఏర్పాటుకు విషయం రైల్వో బోర్డు పరిశీలనకు పంపినట్లు తెలిపారు.
6. గద్వాల రైల్వే స్టేషన్‌లో ప్రయాణికుల సౌకర్యార్థం ప్లాట్ ఫామ్ 2 నుంచి అప్రోచ్ రోడ్డుకు ఫుటోవర్ బ్రిడ్జ్ నిర్మాణానికి గ్రీన్ సిగ్నల్

ప్లాట్ ఫామ్ ఎత్తు పెంపు..

7.దేవరకద్ర నియోజకవర్గంలోని ప్రముఖ పుణ్యక్షేత్రం కురుమూర్తిలక్ష్మీ నరసింహస్వామి రైల్వే స్టేషన్‌లో ప్లాట్ పామ్ ఎత్తు పెంపును పరిశీలిస్తున్నట్లు తెలిపారు. ప్రాధాన్యతల వారీగా తీసుకుని త్వరలో ఆ పనులు ప్రారంభిస్తామని వివరణ ఇచ్చారు.

8. పెద్దచింతకుంట ఆర్‌యూబీ 202 వద్ద మరమ్మతులు నారాయణపేట జిల్లా మరికల్ మండలం పెద్దచింతకుంట వద్ద రైల్వే అండర్ బ్రిడ్జ్ వద్ద రోడ్డు మరమ్మత్తులకు రైల్వేశాఖ పచ్చ జెండా ఎంపీ అరుణమ్మ పంపిన ఈ ప్రతిపాదనలు పరిగణలోకి తీసుకుంటున్నట్లు రైల్వేశాఖ సమాధానమిస్తూ లేఖ.ఈ నెలాఖరుగా చదును ప్రక్రియ ప్రారంభిస్తామని హామీ

-వచ్చే ఏడాదిఅంటే (2026 జనవరి చివరిలోగా ఈపనులు పూర్తిచేస్తామని బదులిచ్చిన రైల్వేశాఖ.

- జడ్చర్ల బైపాస్ నిర్మాణంలో తమ ప్రతిపాదనలు పరిగణలోకి తీసుకోవడం పట్ల ఎంపీ డీకే అరుణమ్మ హర్షం వ్యక్తం చేశారు. ఈసందర్భంగా కేంద్ర ప్రభుత్వానికి, ప్రధాని నరేంద్ర మోదీకి, కేంద్ర రోడ్డు రవాణాశాఖ మంత్రి నితిన్ గడ్కరీకి ఎంపీ డీకే.అరుణ ప్రత్యేక కృతజ్ఞతలు చెప్పారు.

గిరిజన సంస్కృతి, సాంప్రదాయాలను కాపాడుకుంటూనే

# దేశ అభివృద్ధిలో భాగస్వాములు కావాలి

- ● నాగర్‌కర్నూలు జిల్లా కలెక్టర్ బాధావత్ సంతోష్
- ● ఘనంగా నాగర్‌కర్నూల్ కలెక్టరేట్లో భగవాన్ బిర్సా ముండా జయంతి ఉత్సవాలు



నివాళులర్పిస్తున్న జిల్లా కలెక్టర్

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, నవంబర్ 15 ప్రభాతవార్త:** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సంక్షేమ పథకాలు సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా విద్యా పరంగా అభివృద్ధి చెందాలని, గిరిజన సంస్కృతి, సాంప్రదాయాలకు ఎంతో విలువలున్నాయని, వాటిని కాపాడుకోవాల్సిన బాధ్యత గిరిజనుల అందరిపైనే ఉంటుందని, బిర్సా ముండా ఆశయాలు ఆదర్శాలను ముందుకు తీసుకో పోవాల్సిన అవసరం ప్రతి ఒక్కరిపై ఉంటుందని నాగర్‌కర్నూలు జిల్లా కలెక్టర్ బాధావత్ సంతోష్ అన్నారు.శనివారం ధర్తీ అబా భగవాన్ బిర్సా ముండా 150వ జయంతి సందర్భంగా గుజరాత్‌లోని దేడియాపాడ నుండి దేశ ప్రధాని నరేంద్ర మోడీ ఆయనకు నివాళులర్పించి, ప్రసంగించారు. ప్రధాని ప్రసంగ కార్యక్రమాన్ని ప్రత్యేక ప్రసారం ద్వారా నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టరేట్లో జిల్లా గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ప్రత్యక్ష ప్రసారం ద్వారా వీక్షించిన జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి ఫిరంగి, విద్యాశాఖ అధికారి ఏ రమేష్ కుమార్, మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారిని రాజేశ్వరి, జిల్లా క్రీడల అధికారి సీతారాం నాయక్, జిల్లావ్యాప్తంగా వివిధ ప్రాంతాలకు చెందిన గిరిజన ఆదివాసి నాయకులు మహిళలువిద్యార్థులు తదితరులు ప్రధాని ప్రసంగాన్ని వీక్షి ంచారు. అంతకుముందు కలెక్టర్, అధికారులు గిరిజన సంఘాల నాయకులు జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బాధావత్ సంతోష్ మాట్లాడుతూ గిరిజనుల సంస్కృతి, సాంప్రదాయాలు చాలా గొప్పవని, గిరిజనులు, బంజారాల ప్రాముఖ్యతను చాటే సాంస్కృతిక,సాంప్రదాయ కట్టుబాట్లు, ఆచారాలను కాపాడుకుంటూనే హక్కులను కాపాడుకోవాల్సిన బాధ్యత ఉంటుందన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఆధ్వర్యంలో నవంబర్ 15 నాడు బిర్సా ముండా జయంతిని ఖిజన్ జాతీయగౌరవ్ దివస్ఖిగా ప్రకటిస్తూ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించు కుంటున్నామని కలెక్టర్ తెలిపారు. విస్మృత పోరాట యోధుణ్ణి స్మరించుకోవడం, ఆదివాసీల్లో -మిగతా4లో..

# బ్యాంక్ గ్యారంటీ తప్పనిసరి

- ● 2025-26 ధాన్యం కేటాయింపునకు అగ్రిమెంట్ చేసుకోవాలి
- ● మహబూబ్‌నగర్ జిల్లా కలెక్టర్ విజయేంద్ర బోయి

**మహబూబ్‌నగర్ బ్యూరో, నవంబర్15, ప్రభాతవార్త:** జిల్లాలో ఖరీఫ్ 2025-26లో పాల్గొనుటకు రైస్ మిల్లర్స్ ప్రభుత్వ ఆదేశాల ప్రకారం మిల్లింగ్ కెపాసిటీలో 10 శాతం బ్యాంక్ గ్యారంటీతో పాటు అగ్రిమెంట్ తప్పనిసరిగా చేసుకోవాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి మిల్లర్లకు సూచించారు. శనివారం జిల్లా కలెక్టర్ కార్యాలయం వి.సి.కాన్ఫరెన్స్ హాల్ లో రైస్ మిల్లర్లతో సమావేశం నిర్వహించారు. జిల్లాలో92 రైస్ మిల్లుల జాబితాకు గాను 3 నెలలుగా కేవలం 42.రైస్ మిల్లర్‌లు మాత్రమే నామ మాత్రం బ్యాంక్ గ్యారంటీ సమర్పించారని అధికారులు వివరించారు. మిల్లింగ్ కెపాసిటీలో 10 శాతం బ్యాంక్ గ్యారంటీ అంద చేయాలని




మాట్లాడుతున్న కలెక్టర్ విజయేంద్ర బోయి

సమావేశాల ద్వారా విజ్ఞప్తి చేశారు. బ్యాంక్ గ్యారంటీ సమర్పించిన వారికి అందుకు ధాన్యము కేటాయింపులు జరిపినట్లు తెలిపారు. మిగత మిల్లర్స్ తప్పని సరిగా -మిగతా4లో..

# అనుమతులను నిర్దేశిత గడువులోగా మంజూరు చేయాలి

- ● నారాయణ పేట జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్



అధికారులతో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్

**నారాయణ పేట, నవంబరు 15 ప్రభాతవార్త :** నారాయణ పేట జిల్లాలో కలెక్టర్ చాంబర్‌లో పరిశ్రమలశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా పరిశ్రమల ప్రోత్సాహక కమిటీ డిఐపిసి సమావేశంలో పరిశ్రమల ప్రోత్సాహక మండలి సమావేశం ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించేందుకు టిజి ఐపాస్ ద్వారా పరిశ్రమల స్థాపనకు అవసరమైన అనుమతులను వివిధశాఖలు నిబంధనల ప్రకారం నిర్దేశితగడువులోగా మంజూరు చేయాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ సూచించారు. ఈ సమావేశంలో ఎస్సీ 12, ఎస్టీ 4, పీహెచ్‌సీ 1 మంది దరఖాస్తుదారులకు పెట్టుబడి సబ్సిడీ మంజూరు చేయడానికి కమిటీ ఆమోదం తెలిపింది. ఈ సమావేశంలో జీఎం లింగేశ్వర్ గౌడ్, ఐపిఓ నర్సింగ్ రావు, ఎల్‌డిఎం విజయ్ కుమార్, సీటీఓ ప్రవీణ్ కుమార్, అసిస్టెంట్ హైడ్రాలాజిస్ట్ నరేశ్, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ అబ్దుల్ ఖలీల్, విద్యుత్ ఎస్ఈ వెంకటరమణ, ఎస్ఆర్ఓ కృష్ణ గౌడ్, సాయి తేజరెడ్డి, ఇరిగేషన్ ఈఈ బ్రహ్మానంద, డిపిఓ సుధాకర్ రెడ్డి, లేబర్ శాఖ తిలక్ తదితర అధికారులు పాల్గొన్నారు.



ధర్నా చేస్తున్న రైతులు

# గన్ని బ్యాగుల కొరతపై రైతుల ధర్నా

**మద్దూరు, నవంబరు 15 ప్రభాతవార్త:** ఉమ్మడి మద్దూరు కొత్తపల్లి మండల పరిధిలో గ్రామాల్లో వరి కొనుగోలు కేంద్రాలు ప్రారంభమైనప్పటికీ మన్నపూర్ గ్రామ రైతులు గన్ని బ్యాగులు అందక ఇబ్బందిపడుతున్నారు. వరి కోత పూర్తై దాదాపు 30 రోజులు గడుస్తున్నా గన్ని సంచులు లేకపోవడంతో రైతులు మన్నాపూర్ మహబూబ్‌నగర్ ప్రధాన రహదారిపై ధర్నా నిర్వహించారు.రైతుల ఆందోళనకు కొత్తపల్లి మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు మధుసూదన్ రెడ్డితో పాటు పార్టీ కార్యకర్తలు ఐక్యమత్యం ప్రకటించారు.రైతులకు వెంటనే గన్ని బ్యాగులు, అవసరమైన సదుపాయాలు అందేలా చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. అధికారులు స్పందించి త్వరితగతిన గన్ని బ్యాగులు అందజేస్తామని హామీ ఇవ్వడంతో రైతులు ధర్నా కార్యక్రమాన్ని విరమించారు. ఇదిలా ఉండగా పోలీసులు రహదారిపై వాహనాల రాకపోకలకు ఎలాంటి అంతరాయం కలగకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల రైతులు, బిఆర్ఎస్ నాయకులు పి.మన్నెం యాదవ్, నిడ్జింత వెంకటరెడ్డి, నరసింహులు, రవి పాల్గొన్నారు.



## రైతుల సంక్షేమం కోసమే

# ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటు

- ● గద్వాల జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్

**గద్వాల టౌన్ నవంబర్ 15, ప్రభాతవార్త:** రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి, మద్దతు ధర చెల్లిస్తూ వరి, పత్తి, మక్క జొన్నలను కొనుగోలు చేయడం జరుగుతుందని,వ్యవసాయ అధికారులురైతులకు ఇబ్బంది కలగకుండా నిబంధనల ప్రకారం కొనుగోలు ప్రక్రియ సజావుగా జరిగేలా చూడాలని జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్ అన్నారు.శనివారం కలెక్టర్ కార్యాలయంలోలోని సమావేశ మందిరంలో మండల వ్యవసాయ అధికారులు, వ్యవసాయ విస్తీర్ణాధికారులతో వరి, మక్క, పత్తి కొనుగోలు ప్రక్రియసజావుగా నిర్వహించే విధంగా తీసుకోవాల్సిన చర్యల పట్ల అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, పత్తి కొనుగోలు కేంద్రాలకు వచ్చిన రైతులకు నాణ్యత లేదని తిప్పి పంపే పరిస్థితి ఏర్పడకుండా వ్యవసాయ విస్తీర్ణ అధికారులు సీసీఐ నిబంధనల ప్రకారం తీసుకోవలసిన జాగ్రత్తల పట్ల రైతులకు అవగాహన కల్పించాలని, రంగు మారిన పత్తి, తేమశాతం 8నుండి 12 శాతం ఉండేలా చూసుకున్న




సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ సంతోష్



సమావేశానికి హాజరైన వివిధ శాఖల అధికారులు

పిదప పత్తి కొనుగోలు కేంద్రాలకు పంపించే విధంగా చూడాలన్నారు.నాణ్యతలేని పత్తిని సిసిఐ వారు తిరస్కరించడం వల్ల రైతులు అసౌకర్యానికి గురి అవుతున్నారని తెలిపారు. అన్ని కొనుగోలు కేంద్రాలలో అవసరమైన సదుపాయాలను ఏర్పాటు చేయడం జరిగిందని, ప్రస్తుతం వర్షాలు కూడా తగ్గుముఖం పట్టినంతన వచ్చే రెండు నెలలు రైతులకు అసౌకర్యం కలగకుండా, జాగ్రత్తగా కొనుగోలు ప్రక్రియ జరిగేలా చూడాలన్నారు. మొక్కజొన్న సేకరణకు ఇప్పటికే మానుపాడు, కృతూర్ లవద్ద కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి మొక్కలు సేకరించడం జరుగుతుందని, మరో రెండు కొనుగోలు కేంద్రాలు రైతుల సౌకర్యార్థం ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. మొక్కజొన్న మద్దతు ధర క్వింటాలకు 2,400 అందించడం జరుగుతుందని, నిబంధనల ప్రకారం 14 శాతం తేమ ఉండేటట్లు చూడాలని సూచించారు.ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి సక్రియనాయక్, వ్యవసాయ సహాయ సంచాలకులు సంగీతలక్ష్మి, ఉద్యానవన శాఖ అధికారి అక్బర్ బాషా, జిల్లా పౌరసరఫరాల అధికారి స్వామి కుమార్, మార్క్ ఫీడ్ డి.యం. చంద్రమోళి, వ్యవసాయ ప్రాజెక్టు డిప్యూటీ డైరెక్టర్ జగ్గు నాయక్, సీసీఐ ప్రతినిధి రాహుల్, అన్ని మండలాల మండల వ్యవసాయ అధికారులు, వ్యవసాయ విస్తీర్ణ అధికారులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం విద్యకు అధిక ప్రాధాన్యత ఇస్తుంది

- ● గత పదేళ్లలో బిఆర్ఎస్ చేయలేనిది.. కాంగ్రెస్ ప్రభుత్వం చేసి చూపించింది
- ● దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి



**దేవరకద్ర, నవంబరు 15 ప్రభాతవార్త:** కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం విద్యకు అధిక ప్రాధాన్యత ఇస్తుందని దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి అన్నారు. శనివారం కౌకుంట్ల మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాల విద్యార్థులకు స్కూల్, టై, బెల్టులు పంపిణీ చేసి, అనంతరం పాఠశాలలో ఆర్వో వాటర్ ప్లాంట్‌ను దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా దేవరకద్ర ఎమ్మెల్యే మాట్లాడుతూ గతబిఆర్ఎస్ ప్రభుత్వం విద్యాశాఖను గాలికి వదిలేసిందని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యాశాఖను తన వద్దనే ఉంచుకొని విద్యపై అధిక దృష్టిని కేంద్రీకరించి విద్యావ్యవస్థను సమూలంగా ప్రక్షాళన చేస్తున్నారని, కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం విద్యకు అధిక ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు. గత ఎన్నికల్లో ఎమ్మెల్యే ఇచ్చిన హామీ మేరకు నియోజకవర్గంలో విద్యకు అధిక ప్రాధాన్యత ఇస్తూ, పలు పాఠశాలలను సందర్శించి మౌలిక వసతులు ఏర్పాటుతో పాటు కాలినడకన వెళ్లే విద్యార్థులకు సైకిల్ ఇవ్వడం జరిగిందని, నియోజకవర్గ వ్యాప్తంగా 6 నుండి 10వ తరగతి వరకు ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు స్కూల్స్ షూస్ పంపిణీ చేస్తున్నామని తెలిపారు.విద్యాపరంగా ఎలాంటి సహకారాలైన అందించేందుకు ఎల్లవేళలా సిద్ధంగా ఉన్నానని జిఎంఆర్ తెలియజేశారు. అదేవిధంగా మన పిల్లలకు అంతర్జాతీయ స్థాయి



విద్యార్థులకు షూ, టై, బెల్టు, అందిస్తున్న దేవరకద్ర ఎమ్మెల్యే

విద్యను అందించాలన్న ఉద్దేశంతో ముఖ్యమంత్రి నియోజకవర్గానికి యంగ్ ఇండియ ఇంటిగ్రేటెడ్ స్కూల్ మంజూరు చేశారని, అంతేకాక పల్లమర్రి వద్ద ఐటిఐ కాలేజ్‌ను మంజూరు చేశామని, దేవరకద్ర నియోజకవర్గ కేంద్రానికి డిగ్రీ కాలేజ్ తీసుకొచ్చామని, చిన్నచింతకుంట మండల కేంద్రానికి జూనియర్ కాలేజీను తీసుకొచ్చామన్నారు. గత పదేళ్లలో బిఆర్ఎస్ చేయలేనిది, కాంగ్రెస్ ప్రభుత్వం చేసి చూపించిందని దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో కౌకుంట్ల మండల అధ్యక్షులు రాఘవేందర్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి కిషన్ రావు, ఆర్గనైజింగ్ సెక్రటరీ అరవింద్ కుమార్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ కథలప్ప, యువజన అధ్యక్షులు నరేష్, ఓబీసీ అధ్యక్షులు ఆంజనేయులు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు తుమ్మల నరసింహారెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, మన్యపు రెడ్డి, కురవ కొండన్న,సురేంద్ర చారి, మైనార్టీ అధ్యక్షులు నజీర్, విష్ణు,ఎంపీడీవో శివ ప్రసాద్, ఇంచార్జ్ తహసిల్దార్ ఆంజనేయులు, ముచ్చింతల వెంకటేశ్వర రెడ్డి, మహిపాల్ రెడ్డి, ఇస్రంపల్లి సలాం, రాజోలి నాగరాజు, పుట్టపల్లి చెన్నకేశవులు, శేఖర్, పుట్ట నాగరాజు, వివిధ గ్రామాల ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యాన్ని కేటాయించిన రైస్ మిల్లుకు తరలించాలి

- ●వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి



వరి కొనుగోలు కేంద్రాన్ని పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్

**వనపర్తి, నవంబరు 15 ప్రభాతవార్త:** వరి కొనుగోలు కేంద్రాల నిర్వహకులు రైతులు తెచ్చిన ధాన్యంలో తాలు ఉంటే,క్లీనర్ల ద్వారా తొలగించిన తర్వాతే కొనుగోలు చేయాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. శనివారం జిల్లా కలెక్టర్ వనపర్తి మండల పరిధిలోని పెద్దగూడెం గ్రామంలో ఏర్పాటు చేసిన ఐకెపి వరి కొనుగోలు కేంద్రాన్ని తనిఖీ చేశారు. కొనుగోలు కేంద్రంలో నిర్వాహకులు రైతుల ధాన్యం రిజిస్ట్రేషన్లకు సంబంధించిన రిజిస్టర్ల నిర్వహణను పరిశీలించారు.రైతులు తెచ్చిన ధాన్యాన్ని తెచ్చినట్లుగా రిజిస్టర్లలో నమోదు చేయాలని, తేమ శాతాన్ని కూడా ప్రతిరోజు చెక్ చేసి రిజిస్టర్లలో నమోదు చేయాలని సూచించారు. కలెక్టర్ మాట్లాడుతూ వరి కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు రైతులు తెచ్చిన ధాన్యంలో తాలు ఉంటే, క్లీనర్ల ద్వారా తొలగించిన తర్వాతే కొనుగోలు చేయాలని ఆదేశించారు. నిర్దేశించిన తేమ శాతం వచ్చిన వెంటనే కొనుగోలు చేసి ధాన్యాన్ని కేటాయించిన రైస్ మిల్లుకు తరలించాలని సూచించారు. రైస్ మిల్లు కు తరలించిన అనంతరం అక్కడ వేగంగా అన్‌లోడ్ చేసి ట్రక్ షీట్లు తెప్పించుకొని రైతులకు వేగంగా నగదు పడే విధంగా చర్యలు తీసుకోవాలని పౌరసరఫరాల అధికారికి సూచించారు. అదేవిధంగా కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఇబ్బందులు కలగకుండా చూడాలని నిర్వాహకులకు సూచించారు. పాక్స్ కొనుగోలు కేంద్రం నిర్వాహకులు కూడా అక్కడికే వచ్చి ధాన్యం కొనుగోలు నిర్వహిస్తుండడంతో ఇబ్బందికరంగా ఉందని ఐకెపినిర్వాహకులు సమస్య పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని పౌరసరఫరాల అధికారికి కలెక్టర్ సూచించారు. జిల్లా పౌర సరఫరాల అధికారి కాశీ విశ్వనాథ్, తహసిల్దార్ రమేష్ రెడ్డి తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

# ఇందిరమ్మ రాజ్యంలోనే పేదోడి సొంత ఇంటి కల సాకారం

- కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

**కల్వకుర్తి, నవంబర్15 ప్రభాతవార్త:** ఇందిరమ్మ రాజ్యంలో కాంగ్రెస్ ప్రభుత్వ హయంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ఇండ్లు లేని వారికి ఇండ్లు నిర్మించి ఇచ్చి వారి కళను సాకారం చేస్తున్నది కాంగ్రెస్ ప్రభుత్వమేనని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి పేర్కొన్నారు. కల్వకుర్తి మండలంలోని ఎల్లికట్ట గ్రామంలో నూతన నిర్మించిన ఇందిరమ్మ ఇళ్లనుఎమ్మెల్యే కసిరెడ్డినారాయణరెడ్డి శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కల్వకుర్తి నియోజకవర్గానికి 3500 పైన ఇందిరమ్మ ఇండ్లు మంజూరయ్యాయని, అందులో చాలా వరకు స్లాబ్, మరికొన్ని బెస్మెంట్ వరకు పనులు కొనసాగుతున్నాయన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వంతో సొంత ఇంటి కళ నేరవేరిందని సంతోషం వ్యక్తం చేస్తున్నారన్నారు.ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి,గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డికి ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల పక్షాన ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పొల్యూషన్ బోర్డు మెంబర్ ఠాగూర్ బాలాజీసింగ్, లబ్ధిదారులు సునిత, నాయకులు రాములు, లింగయ్య, రాకేష్, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

## నిరంతర సాధనతోనే ఉత్తమ ఫలితాలు



విద్యార్థులకు ప్రేరణ తరగతులను బోధిస్తున్న జిల్లా అధికారి ప్రియాంక

**గద్వాల టౌన్, నవంబర్ 15, ప్రభాతవార్త:** విద్యార్థులు ఉపాధ్యాయులు చెప్పే పాఠాలు శ్రద్ధగా విని, నిరంతరం సాధన చేస్తేనే ఉత్తమ ఫలితాలు సాధిస్తారని జిల్లా ఉపాధి కల్పన అధికారిని ప్రియాంక అన్నారు. జిల్లా కలెక్టర్ బి. ఎం. సంతోష్ ఆదేశాల మేరకు శనివారం గద్వాలలోని మైనారిటీ బాలికల గురుకుల పాఠశాల వసతి గృహంలో జరిగిన విద్యార్థులకు కెరియర్ గైడెన్స్, ప్రేరణ తరగతులను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులు అనుకున్న లక్ష్యాలు నెరవేర్చుకునేందుకు ప్రణాళికతో ముందుకెళ్లాలన్నారు. ఎన్ని ఆటంకాలు ఎదురైనా నిరుత్సాహపడకుండా ధైర్యంగా ముందుకెళ్లినప్పుడే విజయం లభిస్తుందన్నారు.విద్యార్థులు తమ తల్లిదండ్రుల ఆకాంక్షలకు అనుగుణంగా ఉన్నత స్థానాలకు చేరుకొని సమాజంలో తమకంటూ ప్రత్యేక గుర్తింపును పొందాలని సూచించారు. అనంతరం పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. స్టోర్ రూమ్, వంటగదిని తనిఖీ చేసి మెనూ ప్రకారం విద్యార్థులకు రుచికరమైన ఆహారాన్ని అందించాలని పాఠశాల సిబ్బందికి తెలియజేశారు.

## 36 అడుగుల అభయ ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ట



ప్రతిష్టించిన అభయ ఆంజనేయ స్వామి విగ్రహం

**గద్వాల టౌన్ నవంబర్ 15, ప్రభాతవార్త:** ఉండవెల్లి మండలం, జోగులాంబ రైల్వే స్టేషన్ పరిధిలో రూ.కోటి 10లక్షల వ్యయంతో.. 36 అడుగుల భారీ అభయ ఆంజనేయ స్వామి విగ్రహం ఏర్పాటు చేశారు. శనివారం వేద పండితుల మంత్రోచ్ఛరణ మధ్య విశేష పూజలతో ఆధ్యాత్మికత, భక్తి భావం ఉట్టిపడేలా భారీ విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవ కార్యక్రమం జరిగింది. ఈ ప్రతిష్టాపన కార్యక్రమానికి ఆయా ప్రాంతాల నుంచి భక్తులు తరలివచ్చి స్వామివారిని దర్శించుకుని పలు పూజలుచేశారు. కాగా ఉండవల్లిమండల కేంద్రానికి చెందిన ఉప్పలపాటి కోడుమూరు నారాయణరెడ్డి కుటుంబ సభ్యులు ఈ భారీ అభయాంజనేయ స్వామి విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఉప్పలపాటి నారాయణరెడ్డి మాట్లాడుతూ...గత 15 ఏళ్ల కిందట నుంచి స్వామి వారి విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని సంకల్పించుకున్నట్లు తెలిపారు. సరైన స్థల సేకరణ లేక కుదరలేదన్నారు. నేడు అభయాంజనేయ స్వామి విగ్రహ ఏర్పాటుతో తన నిరీక్షణ ఫలించిందని ఆనందాన్ని వ్యక్తం చేశారు.అంతేకాక విగ్రహం చుట్టూ సీతారాముల వారు, పంచముఖి ఆంజనేయస్వామి, నవగ్రహాలు, సుబ్రహ్మణ్యం స్వామి గ్రహాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## భూ సమస్యలు పరిష్కరించేందుకే రెవెన్యూ సదస్సులు



తాడురులో రెవెన్యూ సదస్సు నిర్వహించిన అధికారులు

**ఉప్పునుంతల, నవంబరు15 ప్రభాతవార్త:** గ్రామాలలో నెలకొన్న భూ సమస్యలను క్షేత్రస్థాయిలో పరిష్కరించేందుకు రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు మండల రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ బలరాం నాయక్ పేర్కొన్నారు. శనివారం మండలంలోని తాడూరు గ్రామంలో నిర్వహించిన రెవెన్యూ సదస్సులో ఆయన పాల్గొని పెండింగ్‌లో ఉన్న భూ సమస్యల పట్ల ప్రజలకు అవగాహన కల్పించారు. గతంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన భూభారతి చట్టం 2025లో ఇచ్చిన ఫిర్యాదుల మేరకు తిరిగి రెవెన్యూ సదస్సుల ద్వారా భూ సమస్యల పట్ల అవగాహన కల్పించేందుకు ఈ కార్యక్రమం నిర్వహించినట్టు ఆయన పేర్కొన్నారు. ఈ రెవెన్యూ సదస్సులో మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ బలరాం నాయక్, జిపిఓ వెంకటేష్, పంచాయతీ కార్యదర్శి, సర్వేయర్, రైతులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## కొనుగోలు కేంద్రాల్లో దళారుల రాజ్యం?



దళారులకు ధాన్యం అమ్ముకుంటున్న రైతులు

**నర్వ, నవంబరు 15 ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో దళారులు రాజ్యమేలుతున్నారు. అక్కడే యథేచ్ఛగా ధాన్యం తూకం వేసి తరలిస్తున్నారు. చర్యలు తీసుకోవాల్సిన అధికారులు చోద్యం చూస్తుండడంతో దళారులు ఆడింది ఆట పాడింది పాటగా సాగుతోంది. నారాయణపేట జిల్లా నర్వ మండలంలో ఇప్పటికే వరి కోతలు ప్రారంభం కాగా కొనుగోలు కేంద్రాలకు ధాన్యం వెల్లువెత్తుతోంది. కేంద్రాలను ప్రారంభించినా, కొనుగోళ్లు చేయడం లేదు. అకాల వర్షాల కురిసే ప్రమాదం ఉన్నందున ధాన్యం తడిసిపోతే అసలుకే మోసం వస్తుందని రైతులు ఆందోళన చెందుతూ తక్కువ ధరకైనా సరే ధాన్యాన్ని అమ్ముకోవడానికి దళారులను ఆశ్రయిస్తున్నారు. దీంతో ప్రైవేటు వ్యాపారులు క్వింటాల్‌కు రూ.2300 చొప్పున చెల్లించి కొనుగోళు కేంద్రాలు,కల్లాల వద్దే యథేచ్ఛగా తూకం వేస్తున్నారు. శనివారం నర్వ సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కొనుగోలు కేంద్రం ముందే ప్రైవేటు వ్యాపారి ధాన్యం కొనుగోలు చేసి,యథేచ్ఛగా తరలించాడు. కొనుగోళ్లు ఆలస్యం కావడంతో దళారులకు అమ్ముకుంటున్నట్లు,క్వింటాల్‌కు రూ.500 వరకు నష్టపోతున్నట్లు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## మత్స్యకారుల సమస్యలను పరిష్కరించండి

**పెబ్బేర్, నవంబరు15 ప్రభాతవార్త:** వనపర్తి జిల్లా మత్స్యకారుల మత్స్యకార్మిక సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో శనివారం పెబ్బేరు లోని మత్స్య పారిశ్రామిక సంఘం భవనంలో ఛలో కరీంనగర్‌లో జరిగే మత్స్యకారుల 4వ మహాసభలను విజయవంతం చేయాలని వాల్ పోస్టర్ విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు బాలయ్య మాట్లాడుతూ మత్స్యకారులు ఎదుర్కొంటున్న సమస్యలపై రాష్ట్ర మహాసభలో చర్చించి సమస్యల పరిష్కారం కోసం తగు నిర్ణయాలు రాష్ట్ర కమిటీ తీసుకుంటుందని అందుకు అనుగుణంగా నవంబర్ 25వ తేదీన జరిగే బహిరంగ సభను జయప్రదం చేయాలని కోరారు.ఆర్థిక సంవత్సరం వర్షాకాలం పూర్తి అయిపోయినప్పటికీ ప్రభుత్వం మత్స్యకారులకు చేప పిల్లలు పంపిణీ గాని నగదు బదిలీ గాని చేయకపోవడం చాలా విడ్డూరంగా ఉందని రాష్ట్ర ప్రభుత్వం మతన్యకారులను విస్మరిస్తుందని బాలయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలోజిల్లా అధ్యక్షుడుగొడుగు బాలయ్య,గౌరవ అధ్యక్షులు మేకల ఆంజనేయులు, నాయకులు కురుమూర్తి, భీముడు,ఆనంద్, ఎల్లయ్య, మహేష్, మనోహర్ పాల్గొన్నారు.

## పోలీసులు క్రమశిక్షణ, సమయపాలన పాటించాలి



వీక్లీ పరేడ్ నిర్వహిస్తున్న పోలీసు అధికారులు

**నారాయణ పేట, నవంబరు 15 ప్రభాతవార్త :** నారాయణ పేట జిల్లా ఎస్పీ డా. వినీత్ ఆదేశాల మేరకు నారాయణపేట పోలీస్ పరేడ్ మైదానంలో వారాంత పరేడ్ కార్యక్రమం ఆర్ఐ నరసింహ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యాప్తంగా 140 మంది పోలీస్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు. పరేడ్‌లో వెపన్ డ్రిల్ ఫుట్ డ్రిల్ లాటి డ్రిల్‌తో పాటు క్రమశిక్షణ సమయ పాలనపై ప్రత్యేక శిక్షణ ఇవ్వబడింది. అపద పరిస్థితుల్లో పోలీసులు చేపట్టాల్సిన చర్యలు విధులపై వివరంగా అవగాహన కల్పించారు.ప్రతి పోలీస్ అధికారి నిట్‌టర్న్ అవుట్‌తో విధులు నిర్వర్తించాలని ఆర్ఐ సూచించారు. వీక్లీ పరేడ్ ద్వారా శారీరక ధారుడ్యం నైపుణ్యాలు మెరుగుపడి ప్రజాసేవ మరింత బలోపేతం అవుతుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో సీఐ శివశంకర్, ఎస్ఐలు, ఆర్ఎస్ఐ లు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజా డాక్టర్ బాలకిష్టయ్యకు ఘన నివాళి



బాలకిష్టయ్య విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే

**వనపర్తి ప్రతినిధి, నవంబరు 15 ప్రభాతవార్త :** ప్రజా డాక్టర్ మాజీ ఎమ్మెల్యే డా. బాలకిష్టయ్య శతాబ్ది జయంతి సందర్భంగా వనపర్తి పట్టణంలోని బాలకిష్టయ్య విగ్రహానికి ఎమ్మెల్యే మేఘా రెడ్డి పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాలకృష్ణయ్య జీవితం ప్రజలచే మమేకమై ఉండేదని, డాక్టర్‌గా, ఎమ్మెల్యేగా వనపర్తికి ఎన్నో సేవలందించారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. రైతులను ఇబ్బందులకు గురి చేస్తే కఠిన చర్యలు ధాన్యం లారీకి ఎత్తిన తర్వాత రైతుకు సంబంధం ఉండదు. మిల్లర్లపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. వరి ధాన్యం కొనుగోళ్లలో రైతులను ఇబ్బందులకు గురి చేస్తే కఠిన చర్యలు తప్పవని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు. శనివారం పెద్దమందడి మండలం పామిరెడ్డిపల్లి గ్రామంలో మహిళా సమైక్య ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరి ధాన్యం కొనుగోలు కేంద్రంనుంచి రైతుల ధాన్యాన్ని లారీల లోకి ఎత్తిన తర్వాత రైతులకు ఎలాంటి సంబంధం ఉండదని ఏం సమస్యలున్నా కొనుగోలు కేంద్రంలోనే పరిష్కరించి ధాన్యాన్ని తీసుకోవాలని మిల్లర్లతో రైతులకు ఎలాంటి సంబంధం లేదని ఎమ్మెల్యే చెప్పారు. కొనుగోలు కేంద్రాలలో అన్నదాతలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూసుకోవాల్సిన బాధ్యత నిర్వాహకులదేనని ఆయన అన్నారు. మిల్లర్లపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించి ఎక్కడ ఎలాంటి ఇబ్బందులు లేకుండా ధాన్యం కొనుగోళ్లు కొనసాగించాలని ఎమ్మెల్యే అధికారులకు సూచించారు. కార్యక్రమంలో వనపర్తి వ్యవసాయ మార్కెట్‌యార్డ్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, ఉపాధ్యక్షులు రామకృష్ణారెడ్డి, మాజీ జడ్పిటిసి సభ్యులు రమేష్ గౌడ్, మాజీ ఎంపీపీ రఘు ప్రసాద్, మాజీసర్పంచ్ సిద్దయ్య,ఎంపిడిఓ, తహసిల్దార్,ఎపిఎం మహిళా సంఘం అధ్యక్ష కార్యదర్శులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# పోలీసులు ప్రజల విశ్వాసం చూరగొనాలి

▸▸ జిల్లా ఎస్పీ రావుల గిరిధర్



గౌరవ వందనం స్వీకరిస్తున్న జిల్లా ఎస్పీ రావుల గిరిధర్



సర్కిల్ కార్యాలయంలో రికార్డులను పరిశీలిస్తున్న ఎస్పీ

**ఆత్మకూర్ నవంబర్ 15, ప్రభాతవార్త:** సమాజంలో ప్రతి పోలీసు తన విధుల పట్ల శ్రద్ధ వహిస్తూ ప్రజల విశ్వాసాన్ని చూరగొనేలా పని చేయాలని మన ప్రతి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ పోలీసులకు సూచించారు. శనివారం రోజు ఆత్మకూరు పట్టణంలోని సర్కిల్ కార్యాలయాన్ని వార్షిక తనిఖీల్లో భాగంగా జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ తనకి నిర్వహించి అనంతరం విలేకరులతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలలో శాంతి భద్రత నెలకొల్పే విషయంలో పోలీసులురాజీ పడకూడదని ప్రజల పట్ల అవిధేయతతో పనిచేస్తూ ప్రజలపై విశ్వాసం న్యాయం నిబద్ధత మూడు అంశాలపై శ్రద్ధ వహిస్తూ విధుల పట్ల నిస్వార్థ సేవతో పని చేయాలని ఎస్పీ సూచించారు. ప్రస్తుత సమాజంలో యువత ఆన్లైన్ గేమ్స్ మరియు బెట్టింగ్ యాప్ లపై దృష్టి సారించడం మూలంగా జీవితాలను నాశనం చేసుకుంటున్నారని ఈ నేపథ్యంలో పోలీసులు ప్రతి గ్రామంలో యువతను మేలుకొలిపేలా పనిచేస్తూ సైబర్ క్రైమ్ నేరాలకు దూరంగా ఉండేలా చైతన్యపరచాలని ఆయన అన్నారు. ముఖ్యంగా ఆత్మకూర్ పోలీస్ సర్కిల్ కార్యా లయ పరిధిలో ఎలాంటి పెండింగ్ కేసులుఉండకూడదని నేరాల నియంత్రణ కోసం రాత్రింబ వళ్లు పోలీసులు గస్తీలు నిర్వహిస్తూ శాంతిభద్రతలు కాపాడాలని ఆయన సూచించారు. నేరాల నియంత్రణ కోసం జిల్లా వ్యాప్తంగా ప్రత్యేక పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసి ప్రతి గ్రామంలో పోలీసు అధికారిని నియమించడమేకాకుండా ప్రజలతో స్నేహభావం పెంపొందించుకునే విధంగా పోలీసులకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని ఆయన అన్నారు. అంతకు ముందుగా గద్వాల్ డిఎస్పి వెంకటేశ్వర్‌రెడ్డి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్కు పుష్పగిత్యం అందజేసి పోలీస్ సర్కిల్ కార్యాలయంలోకి ఆహ్వానించారు. అనంతరం సర్కిల్ కార్యాలయ ఆవరణలో పోలీసుల గౌరవ వందనం జిల్లా ఎస్పీ స్వీకరించారు, ఈ కార్యక్రమంలో స్థానిక సీఐ శివకుమార్ ఎస్సైలు పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్ ఉపకార వేతనాలు తక్షణమే చెల్లించాలి



మాట్లాడుతున్న ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి కుతుబ్

**ఆత్మకూర్ నవంబర్ 15, ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం ప్రజా ప్రభుత్వంగా పేర్కొంటున్నప్పటికీ రాష్ట్రంలో అతి గృహాల్లో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థిని విద్యార్థులకు కనీసం పెండింగ్ ఉపకార వేతనాలు కూడా చెల్లించకపోవడం ఎంతవరకు సమంజసమని అఖిల భారత యువజన సమాఖ్య వనపర్తి జిల్లా ప్రధాన కార్యదర్శి కుతూబ్ ప్రశ్నించారు. శనివారం రోజు ఆత్మకూరు పట్టణంలోని సాంఘిక సంక్షేమ ఆస్తుల సందర్శించి ఆయన విద్యార్థుల సమస్యలపై మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని సాక్షాత్తు ముఖ్యమంత్రి వద్దే విద్యాశాఖ కొనసాగుతున్న నేపథ్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఉన్నత విద్యార్థులకు ఫీజు రీయింబర్స్మెంట్ నిధులను విడుదల చేయకపోవడమే కాకుండా కనీసం ప్రభుత్వ వస్తే గృహాలలో విద్యనభ్యసిస్తున్న విద్యార్థిని విద్యార్థులకు ఉపకార వేతనాలు కూడా చెల్లించకపోవడం అంతేకాకుండా నాణ్యమైన భోజనం అందించడంలో ప్రభుత్వం ఘోరంగా విఫలమవుతుందని ఆయన తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాలు నెలకొన్న సమస్యలను సేకరించి ప్రభుత్వానికి నివేదిక అందజేయున్నట్లుగా ఆయన తెలిపారు. అందులో భాగంగానే ఆత్మకూర్ ప్రభుత్వ వసతి గృహాన్ని సందర్శించిన నేపథ్యంలో పలు సమస్యలు పేరుకుపోయాయని కనీసం రెగ్యులర్‌వార్డెన్ లేకపోవడం చేత విద్యార్థులఅవస్థలు వర్ణాతీతంగా ఉన్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. వంట మనుషులు సైతం రెగ్యులర్గా లేకపోవడం చేత విద్యార్థులకు సమయానికి తిండి కూడా లభించడం లేదని ఈ విషయంపై జిల్లా ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టాలని లేనిపక్షంలో ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలకు పూనుకుంటామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఏఐవైఎఫ్ నాయకులు ముజీబ్ తదితరులతో పాటుగా పలువురు పాల్గొన్నారు.

# మాలల రణభేరి మహాసభ కరపత్రాల విడుదల



కరపత్రాలు విడుదల చేస్తున్న దృశ్యం

**ఊట్కూర్, నవంబరు15 ప్రభాతవార్త:** ఊట్కూరు మండల పరిధి లోని కొల్లూర్ గ్రామంలో మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు కె. నారాయణ ఆధ్వర్యంలో నవంబర్ 23న హైదరాబాద్‌లో జరుగ నున్న మాలల రణభేరి మహాసభను విజయవంతం చేయాలనే ఆకాంక్షతో కరపత్రికలను విడుదల చేశారు. మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు జి.చెన్నయ్య, రాష్ట్ర అధ్యక్షుడు బూర్గుల వెంకటేశ్వర్లు ఇచ్చిన పిలుపు మేరకు నిర్వహిస్తున్న మాలల చైతన్య యాత్రలో భాగంగా ఈ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రస్తుత జనాభా లెక్కలు లేకుండా, సరైన ఎంపెరికల్ డేటా ఆధారాలు తీసుకోకుండా, సుప్రీం కోర్టు సూచనలు పాటించకుండా 2011 జనాభా లెక్కలను ఆధారంగా తీసుకొని ఎస్సీ వర్గీకరణ జరపడంతో మాలలకు అన్యాయం జరిగిందని తీవ్రంగా విమర్శించారు. రోస్టర్ పాయింట్ల కేటాయింపు లో కుట్రపూరితంగా తీసుకున్న నిర్ణయాల వల్ల 5 రిజర్వేషన్ ఉన్న గ్రూప్3 మాలలకు, 1ఉన్న గ్రూప్1 కంటే తక్కువ ఉద్యోగాలు రావడం విచారకరమని పేర్కొన్నారు. మాలలపై జరిగిన అన్యా యాన్ని ప్రశ్నించేందుకు నవంబర్ 23న సరూర్‌నగర్ స్టేడియంలో జరుగుతున్న మాలల రణభేరి మహాసభలో అందరూ భారీ ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలి"అని పిలుపునిచ్చారు.ప్రధాన డిమాండ్స్:సుప్రీంకోర్టు సూచనలకు విరుద్ధంగా 2011 జనాభా లెక్క లతో చేసిన ఎస్సీ వర్గీకరణను వెంటనే ఉపసంహరించాలి.రోస్టర్‌పాయింట్ల కేటాయింపును పునఃసమీక్షించి, జీవో 99ను సవరించి గ్రూప్3 లోని మాలలు సహామరో 25కులాలకు న్యాయం చేయాలి. చేవెళ్ల డిక్లరేషన్ ప్రకారం ప్రస్తుత జనాభా ఆధారంగా ఎస్సీ రిజర్వే షన్ల శాతం పెంచాలి. పెండింగ్‌లో ఉన్న ఎస్సీ విద్యార్థుల స్కాలర్ షిప్‌లను తక్షణమే విడుదల చేయాలి.మాల కార్పొరేషన్‌ను ఏర్పాటు చేసి రూ.1000 కోట్ల నిధులను కేటాయించాలి.ఎస్సీ సబ్ ప్లాన్ నిధులపై శ్వేతపత్రం విడుదల చేసి, నిధులను వినియోగించని అధికారులపై చర్యలు తీసుకోవాలి. కార్యక్రమంలో మాల మహా నాడు కార్యకర్తలు,గ్రామ పెద్దలు నర్సిములు, వెంకటప్ప, తిమ్మప్ప, సింగారం శీను,బాలు, అడిగప్ప, నరేష్,పెద్ద పెంటప్ప, హను మంతు, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# మఖ్తల్‌లోనే రాష్ట్ర స్థాయి అండర్ -14 క్రికెట్ ఎంపికలు



క్రీడాకారుల ఎంపిక నిర్వహిస్తున్న దృశ్యం

**మక్తల్ టౌన్, నవంబరు 15 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర క్రీడా శాఖ మంత్రి డా. వాకిటి శ్రీహరి ప్రత్యేక చొరవతో మఖ్తల్ పట్టణంలోని మినీ స్టేడియం లో అండర్ 14 బాలుర క్రికెట్ స్కూల్ గేమ్స్ క్రీడాకారుల ఎంపికను జిల్లా క్రీడల యువజన శాఖ అధికారి వెంకటేష్ శెట్టి, ఎంఈఓ అమిరుద్దీన్, లక్ష్మీ నారాయణ ప్రారంభించారు. అలాగే కట్టా సురేష్ గుప్తా, కోళ్ళ వెంకటేష్‌పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ మంత్రి వాకిటి శ్రీహరి ప్రత్యేక చొరవతోనే మక్తల్ పట్టణంలో ఉమ్మడి జిల్లా స్థాయి అండర్ 14 బాలుర స్కూల్ క్రికెట్ గేమ్స్ క్రీడాకారుల ఎంపిక చేపడుతున్నామని, 80 మంది బాలురు హాజరు కాగా అందులో నుంచి ఉమ్మడి జిల్లా అండర్ 14 జట్టుకు 20 మందిని ఎంపిక చేస్తామని, పూర్తి పారదర్శకంగా, ఎలాంటి పైరవీలకు తావు లేకుండా ప్రతిభకు పట్టం కట్టేలా ఎంపికలు ఉంటాయని అన్నారు. రాష్ట్రస్థాయి ఎంపికలను సైతం మక్తల్‌లో నిర్వహించాలని మంత్రి వాకిటి శ్రీహరి సూచించగా అందుకు మూడు క్రీడా మైదానాలు అవసరమవుతాయని, ప్రస్తుత మఖ్తల్‌లో అందుబాటులో లేనందున. వచ్చే ఏడాది ఖచ్చితంగా మూడు క్రీడా మైదానాలను అందుబాటులోకి తీసుకొచ్చి రాష్ట్రస్థాయి ఎంపికలను మక్తల్ పట్టణంలో నిర్వహించేలా చర్యలు చేపడతామని చెప్పామని డీవైఎస్‌వో అన్నారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు శాలంబిన్ ఉమర్, రహీం పటేల్, ఆదర్శ వెంకటేష్,వలీ, పీఈటీలు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలు

**నారాయణ పేట, నవంబరు 15 ప్రభాతవార్త :** నారాయణ పేట పట్టణ కేంద్రంలోని లైబ్రేరియన్ శిల్ప రామ్మోహన్ మాట్లాడుతూ గ్రంథాలయాలు విజ్ఞానభాండాగారాలు గ్రంథాలయం శాంతికి దేవాలయమని అన్నారు.58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగాజిల్లా గ్రంథాలయంలో విద్యార్థులకు పుస్తక ప్రదర్శన ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు పుస్తక పఠనాన్ని అలవర్చుకోవాలని సూచించారు. పోటీ పరీక్షలకు,ఆసక్తికర విషయాల అధ్యయనానికి గ్రంథాలయాలు ఎంతో మేలు చేస్తాయని తెలిపారు. గ్రంథాలయాల వల్ల నైతిక విలువలతో కూడిన భావి పౌరులుగా తయారవుతారని పేర్కొన్నారు.కార్యక్రమంలో సిబ్బంది, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## బిర్సా ముండా జయంతి వేడుకలు



బిర్సాముండ జయంతి వేడుకలు నిర్వహిస్తున్న దృశ్యం

**నవాబుపేట, నవంబరు 15 ప్రభాతవార్త:** నవాబుపేట మండల పరిధిలోని పలు గ్రామాలలో మండలాధికారులు బిర్సా ముండ జయంతిని నిర్వహించారు. కాకర్ల పహాడ్ గ్రామంలో బీర్సా ముండా 150వ జయంతిని గ్రామస్తులు, ప్రజా ప్రతినిధులు మండల అధికారుల సమక్షంలో బిర్సా ముండ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. కాకర్ల పహాడ్ గ్రామంలో ప్రభుత్వ పథకాల గురించి వివరించిన తహసిల్దార్ శ్రీనివాస్ వాటిని సద్వినియోగం చేసుకోవాలని చెప్పారు. ఇప్పుడు కాకర్ల పహాడ్ గ్రామంలో ఆరు కుటుంబాలకుఇండ్లు మంజూరు కావడం జరిగింది. చెంచు కుటుంబాలకు బ్యాంక్ అకౌంట్, గ్రామ సంఘాలలో ఆడవారి చేరిక అలాగే బర్త్ సర్టిఫికెట్లు, ఆధార్ కార్డులు అధికారులుఇస్తారని చెప్పడం జరిగింది. అవకాశాన్ని సద్వినియోగంచేసుకోవాలని అన్నారు.కార్యక్రమంలో మండలాధికారులు ఎంపీడీవో జయరాం నాయక్, మైసమ్మ ఆలయ కమిటీ చైర్మన్ జగన్మోహన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి మైనొద్దిన్, సింగల్ విండో మాజీ డైరెక్టర్ నర్సింలు, మైసమ్మ కమిటీ మెంబర్ మల్లేష్, అంకం పెంటయ్య, పాశం నర్సింలు, గొర్ల నర్సింహులు, పంచాయతీ కార్యదర్శి శ్రీలత, గ్రామ రెవెన్యూ అధికారిరాకేష్,కారోబార్ నర్సింలు పాల్గొన్నారు.

## రిటైర్డ్ సైనికుడికి సన్మానం

**ఊట్కూర్, నవంబరు15 ప్రభాతవార్త:** ఊట్కూర్ మండలంలోని తిప్రాస్‌పల్లి గ్రామం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో పని చేస్తున్న ఎస్.జి.టి మాణిక్ ప్రభుకు ఎస్.ఎ (సోషల్)గా పదోన్నతి లభించడంతో ఆయనను సింగారం పాఠశాలకు బదిలీ ఆర్డర్లు వచ్చిన సందర్భంగాపాఠశాల తరఫున ఘనంగా వీడ్కోలు కార్యక్రమం నిర్వహించారు. అలాగే, దేశానికి 22 సంవత్సరాలు విశిష్ట సేవలు అందించి ఇటీవలే రిటైర్మెంట్ పొందిన కోళ్ల రాజును కూడా ఈ సందర్భంగా పాఠశాల తరఫున సన్మానించడంతో పాటు ఆయన సేవలకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామేశ్వర్ రెడ్డి, ఉపాధ్యాయులు గీత, నర్సింహా రెడ్డి, పృధ్విరాజ్, మౌనిక, రజిత, పాఠశాల చైర్మన్‌రేణుక, గ్రామ పెద్దలు,మాజీ సర్పంచ్ నారాయణ, డీలర్ నర్సింహా తదితరులు పాల్గొన్నారు.

## గుర్తు తెలియని మృతదేహం లభ్యం

**నారాయణ పేట, నవంబరు 15 ప్రభాతవార్త :** నారాయణపేట రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని అప్పక్‌పల్లి గ్రామ శివారులో ఒక గుర్తు తెలియని యువకుడి మృతదేహాన్ని పోలీసులు గుర్తించారు. ప్రాథమిక విచారణలో మృతుని వయస్సు 30-40 సంవత్సరాల మధ్య ఉండవచ్చని మరణించి దాదాపు 10-15 రోజులు అయి ఉండవచ్చని అంచనా వేశారు. మృతుని శరీరంపై ఏ విధమైన గుర్తింపు పత్రాలు లేదా ఇతర ఆధారాలు లభించకపోవడంతో ఆయనవివరాలు తెలియలేదని మృతదేహం గుర్తింపు సంబంధించి సమాచారం తెలిసిన వారు వెంటనే పోలీసులను సంప్రదించాలని నారాయణపేట రూరల్ ఎస్సై రాముడు విజ్ఞప్తి చేశారు.సంప్రదించాల్సిన ఫోన్‌నంబర్లు ఎస్ఐ 8712670417, సీఐ 8712670383 మరణానికి గల కారణాలు మృతుని గుర్తింపు కోసం పోలీసులు దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

## భర్తతో గొడవపడి వివాహిత అదృశ్యం



అదృశ్యమైన మహిళ నిర్మల (ఫైల్)

**నవాబుపేట,నవంబరు15 ప్రభాతవార్త :** కుటుంబ సమస్యలతో భర్తతో గొడవపడి ఇంటి నుండి వెళ్లిపోయిన వివాహిత అదృశ్యమైన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఎస్సై విక్రమ్ తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధిలోని హనుమసానిపల్లి గ్రామానికి చెందిన చెన్నారం మల్లయ్య భార్య నిర్మలకు ఇద్దరు ఆడ పిల్లలు సంతానం. కుటుంబ సమస్యలతో తరచూ భార్యాభర్తల మధ్య గొడవలతో మనస్థాపానికి గురైన నిర్మల గత నెల అక్టోబర్ 18 వ తారీఖున తెల్లవారుజాము నుండి కనిపించకుండా పోయింది. నిర్మల నాటినుండి బంధువుల దగ్గర కానీఎక్కడ కూడా వెతికినా నేటికీ కనిపించకపోవడం తిరిగి రాకపోవడంతో ఆందోళన చెందిన భర్త మల్లయ్య పోలీసులను ఆశ్రయించాడు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

## కాంగ్రెస్ పార్టీ నాయకుడికి ఎమ్మెల్యే నివాళి

**బిజినేపల్లి, నవంబరు 15 ప్రభాతవార్త:** మమ్మాయపల్లి సీనియర్ కాంగ్రెస్ నాయకుడు, మాజీ ఎంపీటీసీ తమ్మడి బన్నయ్య మృతి పట్ల ఎమ్మెల్యే కూచుకుల్ల రాజేష్ రెడ్డి సంతాపం వ్యక్తం చేశారు. బన్నయ్య పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి మనోధైర్యం కల్పించారు. పార్టీ తరఫున కుటుంబానికి అండగా ఉంటావని భరోసా కల్పించారు. ఆర్థిక సహాయం అందించి తామున్నామంటూ ధైర్యం చెప్పారు. అదే గ్రామానికి చెందిన కీ.శే. ఏటావాలి ధర్మారెడ్డి కుమారుడు ఏటావాలి రాజవర్ధన్ రెడ్డి బన్నయ్య కుటుంబాన్ని పరామర్శించి లక్ష రూపాయలు ఆర్థిక సహాయం అందించారు. పరామర్శించిన వారిలో మలిశెట్టి వెంకటస్వామి, గంగనమోని తిరుపతయ్య,పరశురాములు, విల్సన్, మిద్దె రాములు, బంగారి పర్వతాలు, గొర్ల అంజి, రాము, మస్కూరి శంకర్, ఈశ్వర్, నజీర్, బాలాపీర్, నగేష్, నరేందర్ గౌడ్ తదితరులు ఉన్నారు.

## పుట్టినరోజు వేడుకతో విద్యాభివృద్ధికి మంచి సందేశం

**ఊట్కూర్, నవంబరు 15 ప్రభాతవార్త:** ఊట్కూర్ మండల పరిధిలోని వల్లంపల్లి గ్రామానికి చెందిన మన్నె చంద్రశేఖర్ మనుమడు మన్నె కురుమన్నోల అభిజయ్ జన్మదిన వేడుకలు స్థానిక పాఠశాలలో ఆనందంగా నిర్వహించారు. పుట్టినరోజు వేడుకను పురస్కరించుకొని విద్యాభివృద్ధి కోసం తనవంతుగా పాఠశాల సహాయ నిధికిరూ.2001 అందజేసి మన్నె చంద్రశేఖర్ ఆదర్శంగా నిలిచాడు. ప్రధానోపాధ్యాయురాలు సుజాత మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధికి అందిస్తున్న సహాయం ప్రశంసనీయమైనది. గ్రామంలో తల్లిదండ్రులు పిల్లల పుట్టినరోజులను పాఠశాలలో నిర్వహించడం, పాఠశాలకు తమ వంతు సహాయం అందించడం మంచి భావనకు నిదర్శనం" అని అభినందించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు శశిధర్‌రెడ్డి, సత్యపాల్, ఇందిరాదేవి పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో శనైశ్చరస్వామి వ్రతాలు

**బిజినేపల్లి, నవంబరు 15 ప్రభాతవార్త:** నంది వడ్డేమాన్ గ్రామంలో నందీశ్వర శనేశ్వర ఆలయంలో కార్తీక చివరి శనివారం 306 మంది దంపతులతో శాస్త్రోక్తంగా వేదమంత్రో చరణల మధ్య శనేశ్వర స్వామి వ్రతాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు డా. గవ్వమఠం విశ్వనాథ శాస్త్రి ఆధ్వర్యంలో శనేశ్వరస్వామి వ్రతాలు వేద మంత్రోచ్చరణాల మధ్య నిర్వహించి స్వామివారి కథలను వినిపించారు. బ్రహ్మ సూత్రం గల పరమశివుని భక్తులు పెద్ద సంఖ్యలో దర్శించుకున్నారు. ఆలయ ఆవరణలో గ్రామస్తులు నిర్వహించిన కార్తిక వనభోజనంలో వేలాదిగా పాల్గొన్న భక్తులు అన్న ప్రసాదాన్ని స్వీకరించారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ వెల్దండ గోపాల్ రావు, కమిటీ సభ్యులు రాజేష్, అడ్వకేట్ వీరశేఖర్, ప్రభాకర చారి, శ్రీకాంత్ రెడ్డి, ఆలయ అర్చకులు గవ్వమటం ఉమామహేశ్వర్, శాంతి కుమార్, ఆలయ సిబ్బంది గోపాల్ రెడ్డి, గ్రామస్తులు పాల్గొన్నారు.

## విద్యార్థినిని కొట్టడం తప్పే...

### అసిస్టెంట్ సోషల్ వెల్ఫేర్ ఆఫీసర్ పాండు నాయక్



జరిగిన సంఘటనపై విద్యార్థులను విచారిస్తున్న అసిస్టెంట్ సోషల్ వెల్ఫేర్ ఆఫీసర్ పాండు నాయక్

**లింగాల నవంబర్ 15 ప్రభాతవార్త:** విద్యార్ధినిని వార్డెన్ కొట్టడం తప్పే.. కానీ క్రమశిక్షణ కోసం కొట్టాడని అసిస్టెంట్ సోషల్ వెల్ఫేర్ ఆఫీసర్ పాండు నాయక్ సమాధానం ఇచ్చారు. శుక్రవారం మండలం లోని ఆవుసలికుంట గ్రామానికి చెందిన విద్యార్థి తరుణ్ ఎస్సీ హాస్టల్‌లో ఉంటూ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి చదువుతున్నాడు. విద్యార్థి ప్రవర్తన సక్రమంగా లేకపోవడంతో మందలించి కొట్టిన సంఘటనపై శనివారం అసిస్టెంట్ సోషల్ వెల్ఫేర్ ఆఫీసర్ ఎస్సీ హాస్టల్ తనిఖీ చేసి విద్యార్థులతో, వార్డెన్ కృష్ణయ్యతో విడ విడిగా మాట్లాడారు. హాస్టల్‌లో ఉంటూ క్రమ శిక్షణతో చదువుకోవాలని సూచించారు. అదే విధంగా వార్డెన్ కృష్ణయ్య విడిగా మాట్లాడంతో విద్యార్థి ప్రవర్తన బాగాలేదని, విద్యార్థి మార్పు కోసమే మందలించానని సమాధానం ఇచ్చాడు. విద్యార్థులను కొట్టకూడదని, బెదిరించి ప్రవర్తనలో మార్పు తీసుకురావాలని వార్డెన్ కృష్ణయ్యకు సూచించారు. ఇలాంటి సంఘటన పునరావృతం కాకుండా చూసుకోవాలని, లేనిచో శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## బాధిత కుటుంబానికి పరామర్శ

**బిజినపల్లి, నవంబరు 15 ప్రభాతవార్త:** ఖానాపూర్ చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు నారాయణ కుటుంబాన్ని మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి శనివారం పరామర్శించారు. కొన్ని రోజుల క్రితం నాగార్జున సాగర్ బ్యాక్ వాటర్ వైజాగ్ కాలనీ దగ్గర పడవ ప్రమాదంలో నారాయణ కుమారుడు పృథ్వీరాజ్ మరణించడం బాధాకరమన్నారు. కుటుంబ పరామర్శించి మనోధైర్యం కల్పించారు. ఆయన వెంట మాజీ ఎంపీపీ శ్రీనివాస్ గౌడ్ పార్టీ అధ్యక్షుడు పులేందర్ రెడ్డి పాల్గొన్నారు.

## వైభవంగా సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలు

**బిజినేపల్లి, నవంబరు 15 ప్రభాతవార్త:** పాలెం శ్రీలక్ష్మి అలమేల్ మంగ సమేత వెంకటేశ్వర స్వామి దేవాలయంలో వైభవంగా సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలు నిర్వహించారు. 106 జంటలు సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాల్లో పాల్గొని భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. ప్రధాన ఆలయ అర్చకులు కురవి రామానుజాచార్యులు వేదమంత్రోచారణల మధ్య భక్తులచే పూజలు నిర్వహించారు. స్వామివారిని దర్శించుకున్న భక్తులు కార్తిక దీపాలు వెలిగించారు. అనంతరం ఆలయ కమిటీ దాతల సహకారంతో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

## ఎమ్మెల్యే సమక్షంలో టిపిసిసి ఆర్గనైజింగ్ సెక్రటరీ జన్మదిన వేడుకలు



టీపీసీసీ ఆర్గనైజింగ్ సెక్రెటరీ అరవింద్ కుమార్ రెడ్డిని సన్మానిస్తున్న ఎమ్మెల్యే జిఎంఆర్

**దేవరకద్ర, నవంబరు 15 ప్రభాతవార్త:** కౌకుంట్ల, దేవరకద్ర పార్టీ కార్యాలయాలలో దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి ఆధ్వర్యంలో టీపీసీసీ ఆర్గనైజింగ్ సెక్రెటరీ అరవింద్ కుమార్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శనివారం టిపిసిసి ఆర్గనైజింగ్ సెక్రటరీ అరవింద్ కుమార్ రెడ్డిని దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి శాలువాతో ఘనంగా సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం కౌకుంట్ల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కిషన్ రావు, కౌకుంట్ల మండల అధ్యక్షులు రాఘవేందర్ రెడ్డి, యువజన అధ్యక్షులు నరేష్, ఓబిసి అధ్యక్షులు ఆంజనేయులు, ప్రభు, శ్రీనివాస్ రెడ్డి, శేఖర్, నాగరాజు, తుమ్మల నరసింహారెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి, ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## 5.2 క్వింటాళ్ల పిడిఎస్ రైస్ పట్టివేత



**ధన్వాడ, నవంబరు 15 ప్రభాతవార్త:** ధన్వాడ మండలం కొండాపూర్ గ్రామంలో కోమటి కృష్ణయ్య శెట్టి అనే వ్యక్తికి చెందిన ఇంట్లో అక్రమంగా పిడిఎస్ రైస్ నిల్వ ఉంచినందున పక్క సమాచారంతో టాస్క్ ఫోర్స్, ధన్వాడ పోలీసులు దాడులు నిర్వహించి 5.2 క్వింటాళ్ల పిడిఎస్ రైస్ పట్టుకొని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. డిటి పంచనామా అనంతరం కోమటి కృష్ణయ్యపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ధన్వాడ ఎస్సై రాజశేఖర్ తెలిపారు. ధన్వాడ పోలీస్ స్టేషన్ పరిధిలో ఎవరైనా అక్రమంగా పిడిఎస్ రైస్ నిల్వ ఉంచిన, రవాణా చేసిన, ఇతరులు అమ్మిన అట్టి వ్యక్తులపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.

## రుద్ర యోగ హోమంలో పాల్గొన్న మాజీ మార్కెట్ చైర్మన్ నరసింహగౌడ్

**మక్తల్ టౌన్, నవంబరు15 ప్రభాతవార్త :** మక్తల్ మండల పరిధిలోని పసుపుల గ్రామ సమీపంలో వెలిసిన శ్రీ దత్తాత్రేయ మందిరంలో శనివారం నిర్వహించిన రుద్ర యోగ హోమం కార్యక్రమంతో పాటు మంథన్‌గోడు, మక్తల్ పట్టణంలోని కర్నేగ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకుడు సత్యనారాయణగౌడ్ , సత్యనారాయణ వ్రతంలో పాల్గొన్న మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పి.నర్సింహగౌడ్, మాజీ ఎంపీటీసీ మారుతిగౌడ్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు జుట్లశంకర్, చందాపూర్ అశోక్ కుమార్ గౌడ్, కర్నె శ్రీనివాస్ గౌడ్, నారాయణరెడ్డి, వసంత్ గౌడ్ పాల్గొన్నారు.

## ఫుడ్ ఫెస్టివల్ కార్యక్రమంలో సరస్వతి పాఠశాల విద్యార్థులు



**ఇటిక్యాల నవంబర్ 15, ప్రభాతవార్త;** మండల పరిధిలోని ఎర్రవల్లి చౌరస్తాలో గల సరస్వతి టెక్నో స్కూల్ పాఠశాల విద్యార్థులు శనివారం ఫుడ్ ఫెస్టివల్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమం లో పాఠశాల చిన్నారులు 260 కి పైగా విద్యార్థులు వారి ఇంటి నుండి వంటకాలను తయారు చేసుకొని తీసుకువచ్చి ఫుడ్ ఫెస్టివల్ కార్యక్రమంలో స్టాల్స్ రూపంలో పెట్టి వంటకాలను అతిథులకు తోటి స్నేహితులకు విద్యార్థుల తల్లిదండ్రులకు పంపిణీ చేశారు. చాలామంది అమో ంటు మరియు ఫోన్ పే రూపంలో విద్యార్థులకు అమౌంట్ పంపించి కావలసిన ఆహార పదార్థాలను తీసుకొని టేస్ట్ చేశారు పాఠశాల చైర్మన్ గోవర్ధన్‌రెడ్డి, విద్యార్థులకు, విద్యార్థుల తల్లిదం డ్రులకు విద్యార్థులను అన్ని విధాలుగామన ప్రోత్సాహం ఉంటే వారి భవిష్యత్తును వారే నిర్మించు కోవడంలో కీలక పాత్రులు అవుతారని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గద్వాల్ సంస్కార్ స్కూల్ ప్రిన్సిపల్ సంధ్యారెడ్డి మొదటగా రిబ్బన్‌కటింగ్ పూజ కార్యక్ర మం చేసి ప్రారంభించి విద్యార్థులతో ముచ్చటించిన సంధ్యారెడ్డి తరువాత విద్యార్థులు తీసుకు వచ్చిన స్వచ్ఛమైన ఆహార పదార్థాలను మరియుస్టాల్స్ రూపంలోఉన్న ఫ్యాషన్, స్టేషనరీ విద్యార్థులకు కావలసిన ప్రతిదీ అందుబాటులో ఉండేటట్లు స్టాల్స్‌ను పెట్టడాన్ని చూసి అందరిని అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ గోవర్ధన్ రెడ్డి, డైరెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, కరస్పాండెంట్ మధులిక రెడ్డి, గద్వాల్‌సంస్కార్ స్కూల్ ప్రిన్సిపల్ సంధ్యారెడ్డి, వైస్ ప్రిన్సిపల్ మహిమశ్రీ, ఉపాధ్యాయులు సురక్షిని, ఆంజనేయులు, నాగరాజు, వ్యాయామ ఉపాధ్యాయులు ప్రియాంక లాలు నరేంద్ర. వంశీకృష్ణ. కిరణ్ మరియు విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు..

# దళారులను నమ్మి రైతులు మోసపోవద్దు

### ◆ అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు



వరి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు

**ఇటిక్యాల నవంబర్ 15, ప్రభాతవార్త;** జూరాల ప్రాజెక్టు కింద ఖరీఫ్ సీజన్లో రైతులు పండించిన వరి ధాన్యాన్ని బయట అమ్ముకొని దళారుల వద్ద రైతులు మోసపోవద్దని అల్లంపూర్ ఎమ్మెల్యే విజయుడు రైతులకు సూచించారు. శనివారం ఐకేపీ ఆధ్వర్యంలో ఎర్రవల్లి మండల పరిధిలోని కొండేరు. తిమ్మాపూర్ గ్రామాలలో వరి కొనుగోలు కేంద్రాలను అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు ప్రారంభించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే విజయుడు మాట్లాడుతూ.. ప్రభుత్వం ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాలలో ఏ గ్రేడ్ రకం క్వింటాలుకు కు 2.389 రూపాయలు సాధారణ రకం వరికి2.369 రూపాయల అలాగే సన్నబియానికి అదనంగా 500 రూపాయల బోనస్ చెల్లించబడుతుందన్నారు. పంట దిగుబడి ఎక్కువగా ఉందని రైతుల పండించిన వారిని ప్రతి గింజను ప్రభుత్వం కొనుగోలు చేయాలని ఎమ్మెల్యే అధికారులకు కోరారు. కొండేరు. తిమ్మాపూర్ గ్రామాలలో వరి కొనుగోలు కేంద్రాన్ని అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నీలి శ్రీనివాసులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎర్రవల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వెంకటేశ్ యాదవ్, పోతురాజు సోమనాద్రి, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ రుక్మానందరెడ్డి, బీచుపల్లి, ఉమాపతి నాయుడు, బి ఆర్ఎస్ పార్టీ నాయకులు శ్రీధర్ రెడ్డి, నారాయణ నాయుడు, కోటిరెడ్డి, మాజీ సర్పంచ్ వీరన్న, మాజీ ఎంపిటిసి బొట్టు వీరన్న, శేషు, విర బాబు, ఇన్చార్జి ఏపిఎం సలోమి, వివో ఏలు, గ్రామ సంఘం లీడర్లు, ఏఈఓ నరేష్, తదితరులు పాల్గొన్నారు.

# బ్రహ్మోత్సవాలను విజయవంతం చేద్దాం

### ◆ దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి



ఆంజనేయస్వామి జాతర పోస్టరును విడుదల చేసిన దేవరకద్ర ఎమ్మెల్యే, అధికారులు , నాయకులు

**దేవరకద్ర, నవంబరు 15 ప్రభాతవార్త:** ఆంజనేయ స్వామి బ్రహ్మోత్సవాలను ఘనంగా నిర్వహించి, భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేయాలని దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి అన్నారు. శనివారం దేవరకద్ర మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో చిన్న రాజమూరు ఆంజనేయ స్వామి బ్రహ్మోత్సవాల (జాతర) సందర్భంగా అన్ని శాఖల అధికారులతో దేవరకద్ర ఎమ్మెల్యే సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జిఎంఆర్ మాట్లాడుతూ ఆంజనేయస్వామి బ్రహ్మోత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో కలిసి పని చేయాలని పిలుపునిచ్చారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేసి బ్రహ్మోత్సవాలను విజయవంతం చేద్దామని దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి కోరారు. అనంతరం ఆంజనేయస్వామి దేవస్థాన పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు అంజిల్ రెడ్డి, ఆర్గనైజింగ్ సెక్రటరీ అరవింద్ కుమార్ రెడ్డి, లక్ష్మీ కాంత్ రెడ్డి, ప్రేమ్ కుమార్, భరత్ కుమార్, గోపాల్, ఎంపీడీవో శ్రీనివాసరావు, తాహసిల్దార్ దీపికారెడ్డి, విద్యుత్ శాఖ అధికారులు, వైద్య ఆరోగ్యశాఖ అధికారులు, దేవస్థాన ఈవో తదితరులు పాల్గొన్నారు.

## లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ



**దేవరకద్ర, నవంబరు15 ప్రభాతవార్త:** పేదింటి ఆడపడుచులకు అండగా కళ్యాణ లక్ష్మి,షాదీ ముబారక్ ఉందని దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి అన్నారు. శనివారం దేవరకద్ర మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మండల కేంద్రంలోని వివిధ గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా దేవరకద్ర ఎమ్మెల్యే మాట్లాడుతూ మహిళలు ఈ డబ్బులను వృధా చేయకుండా అవసరానికి వినియోగించు కోవాలన్నారు. ఈ కార్యక్రమంలో దేవరకద్ర మండల అధ్యక్షులు అంజిల్ రెడ్డి, కౌకుంట్ల మండల అధ్యక్షులు రాఘవేందర్ రెడ్డి, గద్దెగూడెం పూర్ణిత, గోపన్ పల్లి శ్రీకాంత్ రెడ్డి, రాంబాబు, అంజన్ కుమార్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు ఫారుక్ అలీ, విక్రమ్ కుమార్, ప్రేమ్ కుమార్, శివకుమార్, నాయి గోవర్ధన్, ఫక్రుద్దీన్, ఎంపీడీవో శ్రీనివాసరావు, తహసిల్దార్ దీపిక రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ కథలప్ప, టీపీసీసీ ఆర్గనైజింగ్ అరవింద్ కుమార్ రెడ్డి, ముఖ్య నాయకులు కార్యకర్తలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## రెడీమిక్స్ ప్లాంట్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే

**దేవరకద్ర, నవంబరు 15 ప్రభాతవార్త:** దేవరకద్ర మండల పరిధిలోని బలుసుపల్లి ఆవరణలో శ్రీలక్ష్మి కన్స్ట్రక్షన్స్ రెడీమిక్స్ ప్లాంట్ ప్రారంభోత్సవంలో దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి పాల్గొన్నారు. ముందుగా దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డికి స్వాగతం పలికిన రెడీమిక్స్ ప్లాంట్ నిర్వాహకులు విజయ మోహన్ రెడ్డి, సుధీర్ రెడ్డి శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం రెడీమిక్స్ ప్లాంట్ ప్రారంభోత్సవంలో పాల్గొని, యాజమాన్యానికి దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి ఆర్గనైజింగ్ సెక్రటరీ అరవింద్ కుమార్ రెడ్డి, మండల అధ్యక్షులు అంజిల్ రెడ్డి, రాఘవేందర్ రెడ్డి, ఫారుక్ అలీ, లక్ష్మీకాంత్ రెడ్డి, అంజన్ కుమార్ రెడ్డి, రాంపండు, చంద్రమౌళి, చందు గౌడ్, ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ ప్రజలు సోదరభావంతో మెలగాలి



గ్రామాన్ని సందర్శించి మాట్లాడుతున్న దామరగిద్ద ఎస్ఐ రాజు

**దామరగిద్ద, నవంబరు 15 ప్రభాతవార్త:** జిల్లా ఎస్పీ డా. వినీత్ ఆదేశాల మేరకుగ్రామాలలో శాంతి–భద్రతల పరిస్థితులను సమీక్షించడం, రాబోయే గ్రామపంచాయతీ ఎన్నికల నేపథ్యంలో అవగాహన కల్పించడం, మత్తు పదార్థాల నివారణ లక్ష్యంగా దామరగిద్ద ఎస్ఐ రాజు శనివారం సాయంత్రం దామరగిద్ద మండలంలోని గడి ముస్కన్‌పల్లి గ్రామాన్ని సందర్శించారు. గ్రామంలో ప్రజలతో ఇంట రాక్ట్ అవుతూ వారి స్థితిగతులు, స్థానిక సమస్యలు, భద్రతా అంశాలు తెలుసుకున్నారు. రాబోయే పంచాయతీ ఎన్నికలు శాంతియుతంగా, నిష్పక్షపాతంగా జరిగేందుకు అందరూ సహకరించాలని సూచించారు. స్థానిక సంస్థల ఎన్నికల సమయంలో ఎలాంటి వివాదాలు, అక్రమాలు, బెదిరింపులు, చర్యలు గమనించిన వెంటనే సంబంధిత పోలీసులకు సమాచారం ఇవ్వాలని ప్రజలకు అవగాహన కల్పించారు. అలాగే గ్రామాలలో మత్తు పదార్థాలకు దూరంగా ఉండా లని, ప్రజలంతా కలిసి మెలిసి సోదరా భావంతో మెలగాలని కోరారు. ఎన్నికల సమయంలో ఎవరికైనా ఒత్తిడి, బెదిరింపులు, ప్రలోభాలు ఎదురైతే వెంటనే పోలీస్‌శాఖను సంప్రదించవచ్చని అధికారులు తెలి పారు. గ్రామంలో సామరస్య వాతావరణం, పరస్పర గౌరవం, చట్ట పరమైన అవగాహనపై సూచనలు చేశారు. గ్రామ ప్రజలకు సమస్య లుంటే పై అధికారులతో చర్చించి పరిష్కరించడం జరుగుతది అని తెలిపారు. కార్యక్రమంలో పోలీసు సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

# రైతులు కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

### - కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి



ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

**కల్వకుర్తి, నవంబర్ 15 ప్రభాతవార్త:** ప్రభుత్వ మద్దతు ధరతో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడి అన్నారు. కల్వకర్తి పట్టణంలోని మోడల్ డిగ్రీ కళాశాలఎదురుగా ఉన్న రైతు వేదిక దగ్గర మెప్మా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన,వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ముఖ్య అతిథిగాహాజరై శనివారంప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు దళారులను నమ్మి మోసపో వద్దన్నారు. ప్రభుత్వం రైతులకు అనుకూలంగా ధాన్యం కొనుగోలు కేంద్రాలలో మద్దతు ధరతో పాటు గోనెసంచులను అందుబాటులో ఉంచిందన్నారు. వీటితో పాటుసన్నాలకు రూ.500బోనస్ ప్రభుత్వం అందిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో పొల్యూషన్ బోర్డు మెంబర్ ఠాగూర్ బాలాజీ సింగ్, మార్కెట్ చైర్మన్ మనీలా సంజీవ్ కుమార్‌యాదవ్, మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్, ఎస్సీఎస్టీ అట్రాసిటీ మానిటరింగ్ కమిటీ సభ్యులు జిల్లెల్ల రాములు, మార్కెట్ డైరెక్టర్లు రమాకాంత్‌రెడ్డి, మసూద్, నాయకులు సంతు యాదవ్, దున్న సురేష్, దున్న భాస్కర్, మహిళా సంఘం సభ్యులు, రెహానా బేగం, జ్యోతి, సుగుణ, సుమతి, మంజు భార్గవి, అనసూయ, తదితరులు పాల్గొన్నారు.

## సామాజిక బాధ్యతలపై అవగాహన

**బిజినేపల్లి, నవంబరు 15 ప్రభాతవార్త:** విద్యార్థులు సమాజంలో సామాజిక బాధ్యతగా మెలగాలని వ్యవసాయ డిగ్రీ కళాశాల ప్రొఫెసర్ డా.వి.స్వర్ణలత అన్నారు. వ్యవసాయ కళాశాల ఆధ్వర్యంలో పాలెం శ్రీ గాయత్రి ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. డా.వి స్వర్ణలత మాట్లాడుతూ విద్యార్థులు సైబర్ నేరం, పరిశుభ్రత అంశాలపై సామాజిక బాధ్యత కలిగి ఉండాలన్నారు. వ్యవసాయ కళాశాల రెండో సంవత్సరం సిడిబ్యాచ్ విద్యార్థినీ, విద్యార్థులు సురక్షితమైన ఇంటర్నెట్ పద్ధతులు, బాధిత రహితమైన ఆన్లైన్ ప్రవర్తన వాటి యొక్క పరిణామాలు, పరిశుభ్రత, నైతికత ప్రవర్తన, నిర్వ హించడంలో విద్యార్థుల పాత్రపై దృష్టి సారించి ఒక అర్థవంతమైన ప్రదర్శన నిర్వహించారు. విద్యార్థులు తయారు చేసిన పోస్టర్ డిజిటల్ భద్రత, పర్యావరణ అవగాహన బాధ్యతాయుతమైన పౌరసత్వంపై అవగాహన కల్పించారు. విద్యార్థులను సురక్షితమైన ఆన్లైన్ అలవాట్లు పరిశుభ్రత, సానుకూల సామాజిక ప్రవర్తనకు కట్టుబడి ఉండాలని ప్రోత్సహించి ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్‌రఫీ, మహమ్మద్ పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## సమాజానికి దిక్సూచిలు వయోవృద్ధులు



వయోవృద్ధుల దినోత్సవం నిర్వహిస్తున్న దృశ్యం

**నారాయణ పేట, నవంబరు 15 ప్రభాతవార్త :** నారాయణ పేట జిల్లా కేంద్రంలో లయన్స్ క్లబ్ కార్యాలయంలో వయోవృద్ధుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. సమాజానికి దిక్సూచిలుగా నిలిచే వయోవృద్ధులను ప్రతి ఒక్కరూ గౌరవించాలని లయన్స్ క్లబ్ అధ్యక్షురాలు సరిత హరి నారాయణ్ బట్టడ్ అన్నారు. ఈ సందర్భంగా శకుంతల ఎడికే, ఆత్మరాం ఎడికే, డా. వై.మల్లికార్జున్, దిలీప్ కుమార్, వైకుంఠ్ విశ్వనాథ్, కళ్యాణి, వీరన్న ఎల్లేరి సత్యనారాయణ తదితరులను శాలువాలతో సత్కరించి శ్రీఫలం అందజేశారు. అనంతరం వారికి మిఠాయిలను పంపిణీ చేశారు. వయోవృద్ధులు సమాజ అభివృద్ధికి తమ అనుభవం ద్వారా దారిదీపంగా నిలుస్తారని అధ్యక్షురాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ గవర్నర్ హరి నారాయణ్ బట్టడ్, శ్రీనివాస్‌లాహోటి, బీంచందర్ గౌడ్, జనార్ధన్, సధానంద్ చారి, కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## లోక్ అదాలత్ ద్వారా 2030 కేసులు పరిష్కారం

**నారాయణపేట, నవంబరు 15 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర లీగల్ సర్వీసెస్ అథారిటీ ఆదేశాల మేరకు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో ప్రత్యేక లోక్ అదాలత్ నిర్వహించారు. ఈ సందర్భంగా పేట కోస్గి న్యాయస్థానాల్లో మొత్తం 2030 కేసులు రాజీమార్గం ద్వారా పరిష్కరించబడ్డాయని జిల్లా ప్రధాన న్యాయమూర్తి బోయ శ్రీనివాసులు తెలిపారు. ఈ పరిష్కారాలతో ప్రభుత్వానికి రూ.5,80,000 ఆదాయం సమకూరిందని పేర్కొన్నారు. ప్రజలు రాజీమార్గం ద్వారా కేసులు ముగించుకునేందుకు మరో అవకాశం డిసెంబర్ 13న జాతీయలోక్ అదాలత్ జరగనుందని ఆయన గుర్తుచేశారు. కక్షిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. లోక్ అదాలత్ విజయవంతం కావడానికి న్యాయమూర్తులు పోలీస్ అధికారులు జట్టుగా సిద్ధంగా ఉండాలని ఆదేశించారు. కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జి డీఎల్ఎస్ఏ సెక్రటరీ వింధ్య నాయక్, ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి బి.మనోజ్, న్యాయవాదులు పాల్గొన్నారు.

## చిన్న,మధ్య తరహా పరిశ్రమల స్థాపనకు ప్రభుత్వం మద్దతు



మాట్లాడుతున్న జిల్లా పరిశ్రమల మేనేజర్ రామలింగేశ్వర గౌడ్

**నారాయణపేట, నవంబరు 15 ప్రభాతవార్త:** నారాయణ పేట జిల్లా కోస్గిలో ఇంజనీరింగ్ డిప్లమా విద్యార్థులు కొత్త పరిశ్రమలను స్థాపించి కనీసం పది మందికి ఉపాధి కల్పించే స్థాయికి ఎదగాలని జిల్లా పరిశ్రమల మేనేజర్ రామలింగేశ్వర గౌడ్ సూచించారు. కోస్గి పట్టణంలోని ప్రభుత్వ ఇంజనీరింగ్ కళాశాలలో విద్యార్థులకు పరిశ్రమల వ్యవస్థాపకతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. చిన్న,మధ్య తరహాపరిశ్రమల స్థాపనకు ప్రభుత్వం అన్ని విధాలుగా తోడ్పాటు అందిస్తుందని ఆయన తెలిపారు. స్వయం ఉపాధి ద్వారా వ్యక్తిగత అభివృద్ధి మాత్రమే కాకుండా మరికొందరికి కూడా ఉపాధి అవకాశాలు సృష్టించవచ్చని పేర్కొన్నారు. పరిశ్రమ స్థాపన ప్రక్రియ రుణ సౌకర్యాలు సబ్సిడీలపై విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో ఐపిఓ నర్సింగరావు, ఎల్డీఎం విజయ్‌కుమార్, ప్రిన్సిపాల్ శ్రీనివాసులు, వెంకటరెడ్డి, ఏడీసీ మేనేజర్ నవీన్ రెడ్డి, అసిస్టెంట్ మేనేజర్ నవీన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## వరి కొనుగోలు కేంద్రం ప్రారంభించిన మార్కెట్ చైర్మన్



కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న మార్కెట్ చైర్మన్ ప్రమోదినిరెడ్డి

**పెబ్బేర్, నవంబరు 15 ప్రభాతవార్త:** పెబ్బేరు మండలం రాంపురం గ్రామంలో పిఎసిఎస్,మెప్మా ఆధ్వర్యంలో నిర్వహించే వరి కొనుగోలు కేంద్రాలను వనపర్తి ఎమ్మెల్యే తుడి మెగా రెడ్డి ఆదేశానుసారం శనివారం మార్కెట్ చైర్మన్ ప్రమోదిని రెడ్డి ప్రారంభించారు. ఈ ప్రయోజనాలనురైతులు సద్వినియోగం చేసుకోవాలని ఎలాంటి దళారులను నమ్మకుండా కొనుగోలు కేంద్రాలకు వచ్చి దళారులను నమ్మకుండా కొనుగోలు కేంద్రాలకు వచ్చి మీ ధాన్యాన్ని విక్రయించి మద్దతు ధరతో పాటు బోనస్ పొంది రైతులు లబ్ధి పొందాలని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ కోదండ రాంరెడ్డి, పట్టణ అధ్యక్షులు కార్వాకుల వెంకట రాములు, నాయకులు సురేందర్ గౌడ్, రామన్ గౌడ్, యుగంధర్ రెడ్డి, జగదీశ్వర్ రెడ్డి, సత్యనారాయణరెడ్డి, ఏపీఎం శ్రీనివాస్, ఏవో చక్రవర్తి తదితరులు పాల్గొన్నారు.

## పీడీఎస్‌యూ జిల్లా మహాసభలను జయప్రదం చేయండి

### - పిడిఎస్‌యూ రాష్ట్ర సహాయ కార్యదర్శి సాయికుమార్

**మహబూబ్‌నగర్, నవంబర్ 15, ప్రభాతవార్త:** మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలో జరగనున్న పి.డి.ఎస్.యు మహబూబ్‌నగర్ జిల్లా 16వ మహాసభలను విజయవంతం చేయాలని పిడిఎస్‌యూ రాష్ట్ర సహాయ కార్యదర్శి సాయికుమార్ పిలుపునిచ్చారు. ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పి.డి.ఎస్.యు) మహబూబ్ నగర్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని పిడిఎస్‌యూ కార్యాలయంలో విలేకరుల సమావేశం పిడిఎస్‌యూ జిల్లా అధ్యక్షుడు మారుతీ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధాన వక్తగా పాల్గొన్న పి.డి.ఎస్.యు రాష్ట్ర సహాయ కార్యదర్శి సాయి కుమార్ మాట్లాడుతూ సమాజ మార్పుకు ప్రధానమైనది విద్య, అయితే పాలకుల నిర్లక్ష్యంతో విద్యావ్యవస్థ క్రమంగా పతనం అవుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యాసంస్థల పేరుతో వ్యాపారం చేస్తున్న కార్పొరేట్ యాజమాన్యాలు పేద, మధ్యతరగతి విద్యార్థులపై భారంమోపుతున్నాయని తెలిపారు. ప్రత్యేకంగా ప్రైవేట్ సంస్థలు నిబంధనలకు విరుద్ధంగాఅధిక ఫీజులు వసూలు చేస్తున్నాయని తెలిపారు. పేదలరక్తాన్ని డొనేషన్ల రూపంలో పీలుస్తున్నారు"అంటూమండిపడ్డారు. విద్యనుహక్కుగా, వ్యాపారం కాకుండా అందరికీ ఉచితంగా అందించే విధానంకోసం పి.డి.ఎస్.యు పోరాటం కొనసాగిస్తోంది, శాస్త్రీయ విద్య, సమానత్వ సమాజ నిర్మాణంలో, విద్య, ఉపాధి, ఉద్యోగ హామీల కోసం సంస్థ నిరంతర ఉద్యమంసాగిస్తోందని తెలిపారు. నేపథ్యంలో నవంబర్ 20నజరిగే మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంగా జరగ బోయే పి.డి.ఎస్.యు జిల్లా16వమహాసభలను విద్యార్థులు, విద్యావంతులు, సామాజిక వాదులు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

## ఉచిత కంటి పొర శస్త్ర చికిత్స శిబిరానికి విశేష స్పందన

**లింగాల, నవంబరు 15 ప్రభాతవార్త:** అనూష ప్రాజెక్ట్స్ ప్రైవేటు లిమిటెడ్ అధినేత అండపల్లి జలంధర్ రెడ్డి సహకారంతో శంకర్ నేత్రాలయం చైన్నె వారు సంయుక్తంగా నిర్వహిస్తున్న ఉచిత కంటి శస్త్ర చికిత్స శిబిరానికి విశేషస్పందన లభించింది. శనివారం లింగాల మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో నిర్వహిస్తున్న ఉచిత కంటి శస్త్ర చికిత్స శిబిరం విజయవంతంగా ఏడవ రోజు కొనసాగింది. ఈ సందర్భంగా లింగాల మండలంలోని ఆయా గ్రామాల్లో కంటి సమస్యతో బాధపడుతున్న పేద ప్రజలకు కంటి పరీక్షలు నిర్వహించి, ఇక్కడే మొబైల్ ఐ సర్జికల్ యూనిట్ రెండు బస్సులో కంటి ఆపరేషన్ చేస్తున్నట్లు శంకర్ నేత్రాలయ కోఆర్డినేటర్ రాజు, రేనయ్య తెలిపారు. ఈ నెల 10 వతేది నుంచి శనివారం వరకు 800 మందికి కంటి పరీక్షలు నిర్వహించి, అందులో కంటి పొర సమస్యతో బాధపడుతున్న వారికి శనివారంతో 50మంది కంటి ఆపరేషన్లు చేసినట్లు తెలిపారు. ఆపరేషన్ చేసుకున్నవారికి ఉచితంగాఅద్దాలు, మందులు అందజేశారు. మండలంలోని ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. డాక్టర్. అలేక్, బాన్సాలా, శంకర్ నేత్రాలయ కోఆర్డినేటర్ రాజు, రేనయ్య తదితరులు పాల్గొన్నారు.

# వృద్ధులపట్ల గౌరవంగా మెలగాలి

- వారి మానసిక స్థితిని గ్రహించాలి : కలెక్టర్ విజయేంద్ర బోయి
- ఘనంగా అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవం




ర్యాలీలో పాల్గొన్న కలెక్టర్

**మహబూబ్‌నగర్ బ్యూరో, నవంబర్ 15,ప్రభాతవార్త:** వృద్ధులను గౌరవించటంలో మనందరం బాధ్యతతో వ్యవహరించాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి అన్నారు. అంతర్జాతీయ వయోవృద్ధుల వారోత్సవాలలో భాగంగా శనివారం స్థానిక స్టేడియం గ్రౌండ్ నుండి అంబేద్కర్ చౌరస్తా వరకు వృద్ధుల పట్ల వ్యవహరించాల్సిన తీరుపై నిర్వహించిన ఖిఅవగాహన ర్యాలీఖి ని కలెక్టర్ పచ్చజెండా ఊపి ప్రారంభించి ప్రసంగించారు. వృద్ధులపట్ల గౌరవంగా,దయతో వ్యవహరించాలని, వారి అవసరాలను అర్థం చేసుకోవాలని,వారి మానసిక స్థితిని గ్రహించి మసలుకోవాలన్నారు.అనంతరం అంబేద్కర్ చౌరస్తా వద్ద వృద్ధుల పట్ల వ్యవహరించాల్సిన ప్రవర్తనపై ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి ఇందిర, జిల్లా సంక్షేమ అధికారిణి జరీనా బేగం, అదనపు ఎస్పీరత్నం,జడ్పీ సిఈఓ వెంకటరెడ్డి, జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి కె.జనార్ధన్, డిఎంహెచ్ఓ కృష్ణ, సీనియర్ సిటిజన్ ఫోరం అధ్యక్షుడు జగపతిరావు, రాజసింహుడు, కోటిరెడ్డి, నాగేంద్రస్వామి, సూర్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## స్వంత ఇల్లు కల నెరవేర్చడం ఎంతో ఆనందదాయకం

**ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశానికి వెళ్లిన అదనపు కలెక్టర్**



**నారాయణ పేట, నవంబరు15 ప్రభాతవార్త:** నారాయణపేట ఎమ్మెల్యే పర్ణిక రెడ్డి ఆదేశానుసారం మండలంలోని అప్పక్‌పల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశ కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్‌తో కలిసి పేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రాంపురం శివారెడ్డి హాజరయ్యారు. ప్రతి ఒక్కరి స్వంత ఇల్లు కల నెరవేర్చడం ఎంతో ఆనందదాయకమని ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల ద్వారా ప్రజల ఆశలు నెరవేర్చుతోందని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ సుదర్శన్, హౌసింగ్ ఏఈ శ్వేత, ఏఎంసి వైస్ చైర్మన్ హన్మంతు, ఆర్టిఏ మెంబర్ పోషల్ రాజేష్ పాల్గొన్నారు. అలాగే ఏఎంసి డైరెక్టర్ బోయ శరణప్ప, మండల నాయకులు గౌస్, రాజీ రెడ్డి, గ్రామ నాయకులు కన్నిరెడ్డి, అశోక్ రెడ్డి, గోపాల్ రెడ్డి తదితరులు హాజరయ్యారు.

## ఇంట్లో ఉరి వేసుకుని యువతి మృతి

**లింగాల, నవంబరు 15 ప్రభాతవార్త:** ఇంట్లో ఎవ్వరూ లేని సమయంలో ఓ యువతి ఉరి వేసుకుని మృతి చెందిన సంఘటన లింగాల మండలంలోని ధారారం గ్రామంలో ఆలస్యంగా వెలుగు చూసింది. ఎస్సై వెంకటేశ్వర్లు గౌడ్ కథనం ప్రకారం ధారారం గ్రామానికి చెందిన చెంచు శ్రీనివాసులు కుమార్తె శ్రావణి (20) ఇంట్లో ఉరి వేసుకుని అనుమానాస్పదంగా మృతి చెందినట్లు తెలిపారు. శుక్రవారం ఉదయం తల్లిదండ్రులు చెంచు శ్రీనివాసులు, భాగ్యమ్మ, ఉమాదేవి పొలం వద్దకు వెళ్ళిన తర్వాత ఇంట్లో ఎవ్వరూ లేనిది చూసి తలుపులు మూసి లోపల గొళ్ళెం పెట్టుకొని చున్నీతో ఫ్యాన్‌కు ఉరి వేసుకుని యువతి మృతి చెందినట్లు తెలిపారు. మృతురాలి ఫోన్ తనిఖీ చేయగా అనుమానాస్పదంగా ఉందని మృతి చెందిన యువతి తండ్రి చెంచు శ్రీనివాసులు శనివారం పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు. పోస్టు మార్టం నిమిత్తం అచ్చంపేట ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లారు.

## జూనియర్ కళాశాల సందర్శన

**మహబూబ్‌నగర్, నవంబర్ 15,ప్రభాతవార్త:** జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలను శనివారం జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి సందర్శించారు. కళాశాలలో అందుతున్న ప్రస్తుతం ఉన్న మౌలిక సదుపాయాలపై ఆరా తీశారు. అంతేకాకుండా కావలసిన మౌలిక సదుపాయాల వివరాలను సేకరించారు.కళాశాలలో చెత్తచెదారంగమనించి పరిశుభ్రంగాఉంచుకో వాలని సూచించారు. కళాశాల పరిశుభ్రత లేదని అసంతృప్తి వ్యక్తం చేశారు. కళాశాలలో చెత్త తొలగించి విరిగిన చెట్టు కొమ్మలను తొలగించి పరిశుభ్రంగా ఉంచాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు

## మహా పడిపూజలో పాల్గొన్న మాజీ మంత్రి లక్ష్మారెడ్డి



పూజలో పాల్గొన్న మాజీ మంత్రి లక్ష్మారెడ్డి

**జడ్చర్ల, నవంబర్ 15,ప్రభాతవార్త:** జడ్చర్ల మున్సిపాలిటీలోని వార్డు నెంబర్ 3లోని వెంకటేశ్వర కాలనీలో పార్టీ నాయకుడు కొండేడు సౌజన్య, సురేష్ ముదిరాజ్ స్వామి స్వగృహంలో అయ్యప్ప స్వామి వారి దివ్య మహా పడి పూజ కార్యక్రమంను నిర్వహించారు. పూజలో రాష్ట్ర మాజీ మంత్రి డా. చర్లకోల లక్ష్మారెడ్డి, మున్సిపల్ మాజీ చైర్పర్సన్ దోరేపల్లి లక్ష్మీరవీందర్ ఈ సందర్భంగా వేద బ్రాహ్మణుల,అయ్యప్ప స్వామిదీక్ష గురుస్వాముల ఆధ్వర్యంలోఘనంగా అంగరంగా నిర్వహించారు.సకల దేవతామూర్తుల,మరియు అయ్యప్పస్వామి వారి నామ కీర్తనలతో ఆనందోత్సాహాలతో హరి హర పుత్ర అలంకార ప్రియుడైన అయ్యప్ప స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## రెండు ద్విచక్ర వాహనాలు ఢీ

**- ఇద్దరి పరిస్థితి ఆందోళనకరం**

**జడ్చర్ల, నవంబర్15,ప్రభాతవార్త:** రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొని ఇద్దరు తీవ్రంగా గాయపడటంతో వారి పరిస్థితి విషమంగా ఉన్న ఘటన శనివారం సాయంత్రం జడ్చర్ల మండల పరిధిలోని గంగాపూర్ శివారులోని 167 వ జాతీయ రహదారిపై చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం..గంగపూర్ శివారులోని లలితాంబిక ఆశ్రమం వద్ద గల 167 వ జాతీయ రహదారి పై రెండు ద్విచక్ర వాహనాలు ఢీ కొన్నాయి. మండల పరిధిలోని తంగేళ్లపల్లి గ్రామానికి చెందిన సత్యనారాయణ, మిడ్జిల్‌మండలానికి చెందిన రామకృష్ణకు తీవ్ర గాయాలయ్యాయి సిబ్బంది క్షతగాత్రులను అంబులెన్స్ లో జిల్లా ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. సత్యనారాయణ వద్ద ఉన్న రూ.5400 ఇద్దరి మొబైల్ ఫోన్లను ఆస్పత్రి సిబ్బందికి జడ్చర్ల 108 ఎమర్జెన్సీ టెక్నీషియన్ శివకుమార్ రెడ్డి అందజేసినట్లు తెలిపారు. ఇద్దరి పరిస్థితి విషమంగా ఉందని, మెరుగైన చికిత్స అందిస్తున్నట్లు జిల్లా ఆసుపత్రి వైద్యులు తెలిపారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపడుతున్నట్లు పోలీసులు తెలిపారు.

## నూతన గృహప్రవేశ ప్రత్యేక పూజలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే

**భూత్పూర్,నవంబర్ 15,ప్రభాతవార్త:** బీఆర్ఎస్ కార్యకర్త, రావులపల్లి గ్రామానికి చెందిన కంపిలి వెంకటేష్ భూత్పూర్ పట్టణకేంద్రంలో నూతనంగానిర్మించిన గృహప్రవేశ ప్రత్యేక పూజా కార్యక్రమం శనివారం ఘనంగా నిర్వహించారు.ఈ కార్య క్రమానికి మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డితో పాటు బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు,మున్సిపల్ మాజీ చైర్మన్ సత్తూర్ బస్వరాజ్‌గౌడ్ఇతర నాయకులుఆల శ్రీకాంత్‌రెడ్డి,సత్తూర్ నారాయణగౌడ్,మనెమోని సత్యనారాయణ,తూము శ్రీనివాస్‌రెడ్డి,మేకలసత్యనారాయణ,మూష సాయిలు,గడ్డం ప్రేమ్ కుమార్, మొహ్మద్ సాధిక్,గడ్డం భీమస్వామి,కరివెన బాల్‌రెడ్డి, రావులపల్లి శ్రీనివాసులు పాల్గొన్నారు.

# ప్రమాదాల నివారణకు చర్యలు

- బ్లాక్ స్పాట్లు గుర్తించాలి
- మహబూబ్‌నగర్ జిల్లా కలెక్టర్ విజయేంద్ర బోయి
- ఎస్పీ జానకీ, రవాణా శాఖ అధికారులతో సమీక్ష



సమీక్షలో మాట్లాడుతున్న కలెక్టర్,చిత్రంలో ఎస్పీ జానకీ, రవాణ అధికారులు

**మహబూబ్‌నగర్ బ్యూరో, నవంబర్ 15,ప్రభాతవార్త:** జిల్లాలోని రహదారులపై ప్రమాదాల నివారణకు భద్రతా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి అన్నారు. శనివారం కలెక్టర్ కార్యాలయంలోనిమినీ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి,ఎస్.పి. డి.జానకి తో కలిసి పోలీస్, రవాణా, జాతీయ రహదారులు, అర్ బి శాఖల అధికారులతో జిల్లాలో రహదారి ప్రమాదాల నివారణకు తీసుకుంటున్న చర్యల పై సమీక్షించారు. జిల్లాలో ప్రమాదాలు జరిగే రాష్ట్ర, జాతీయ రహదారులపై ప్రమాదాల నివారణకు అవసరమైన చర్యలు తీసుకుంటున్నట్లు కలెక్టర్ తెలిపారు. రాష్ట్ర రహదారులు, నేషనల్ హైవే 167, 44 లపై ప్రమాదాలు జరిగే బ్లాక్ స్పాట్ లను గుర్తించి సంబంధిత శాఖలు తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రహదారులపై అవసరమైన అన్ని చోట్ల వేగాన్ని నియంత్రించే రంబుల్ స్ట్రిప్ లు, స్పీడ్ బ్రేకులు, వేగానికి సంబంధించిన సైన్ బోర్డ్ లు, బ్రిడ్జిల వద్ద బ్రిడ్జి గోడకు స్టిక్కర్లు, సీసీ కెమెరాలను ఏర్పాటు చేయాలని. సర్వీస్ రోడ్లలో లైట్లు,రోడ్లురిపేర్లు చేయాలని. బాలానగర్, మూసాపేట బ్రిడ్జి పనులు జరుగుతున్న నేపథ్యంలో వాహనదారులకు సర్వీస్ రోడ్లలో పోవడానికి ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా నేషనల్ హైవే అధికారులు చర్యలు తీసుకోవాలని. నేషనల్ హైవే 44, 167లపై మీడియన్ ప్లాంటేషన్ కు రకరకాల పూల మొక్కలను పెట్టాలని అన్నారు. బాలానగర్, మూసాపేట, దివిటిపల్లి వద్ద కొనసాగుతున్న రోడ్‌నిర్మాణ పనులు వేగవంతంగా పూర్తిచేయాలని సంబంధిత శాఖల అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలో ఉన్న ఆర్ అండ్ బి, పంచాయతీ రాజ్ రోడ్లలను మరమత్తులు చేయాలని, జిల్లాలో ఎక్కడ రోడ్డు వల్ల ప్రమాదాలు, ప్రాణ నష్టం జరగకుండా గుర్తించి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. సమావేశంలో ఎస్.పి. జానకి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్‌శివేంద్రప్రతాప్,అడిషనల్ ఎస్పీరత్నం, డీఎస్పీ వెంకటేశ్వర్లు, పంచాయతీ రాజ్ ఈ ఈ, శ్రీనివాస్ రెడ్డి మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ ప్రవీణ్ కుమార్‌రెడ్డి, ట్రాన్స్పోర్ట్, ఆర్.టి.సి. సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

**లిసెన్ టు చిల్డ్రన్..**

జిల్లాలో ఈ నెల 20న అంతర్జాతీయ బాలల హక్కుల దినోత్సవం సందర్భంగా యూనిసెఫ్ సహకారం తో ప్రయోగాత్మకంగా లిసెన్ టు చిల్డ్రన్ అనే కార్యక్రమం నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి తెలిపారు.శనివారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సమావేశ మందిరం లో జిల్లా అధికారులకు,మండల విద్యాశాఖ అధికారులు,మండలప్రత్యేక అధికారులకుటీచర్‌లు, మహిళా,శిశుసంక్షేమశాఖ సూపర్వైజర్‌లు,సి.డి.పి. ఓ.లు, పంచాయతీ కార్యదర్శులు,కార్మిక శాఖ అధికారులకు లిసెన్ టు చిల్డ్రన్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.

## మహిళా శక్తీకరణకు అడుగులు

**- జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్‌రెడ్డి**



స్టడీ మెటీరియల్ పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి

**జడ్చర్ల, నవంబర్ 15,ప్రభాతవార్త:** సెట్విన్ శిక్షణతో ఉపాధి మహిళల పురోగతికి కీలక మద్దతు నైపుణ్యాభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి అన్నారు. జడ్చర్లలో మహిళా సాధికారతకు నూతన 290 మందికి స్టడీ మెటీరియల్ అందజేశారు. జడ్చర్ల మున్సిపాలిటీలోని జౌకీ నగర్ సెట్విన్ శిక్షణ కేంద్రంలో శిక్షణ పొందుతున్న టైలరింగ్, బ్యూటీషియన్, కంప్యూటర్ కోర్సులకు సంబంధించిన 290 మంది మహిళా అభ్యర్థులను ప్రోత్సహిస్తూ, శనివారం జడ్చర్ల శాసన సభ్యులు జనంపల్లి అనిరుద్ రెడ్డి స్టడీ మెటీరియల్‌ను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి మాట్లాడుతూ శిక్షణపొందుతున్న యువత, మహిళలు స్వయం ఉపాధి అవకాశాలను పొందేందుకు ప్రభుత్వం తీసుకుంటున్న సంక్షేమ చర్యలు, నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు ఎంతో ఉపయోగకరమని తెలిపారు. మహిళలు ఆర్థికంగా,సామాజికంగా ముందుకు రావడానికి సెట్విన్ వంటి శిక్షణ కేంద్రాలు కీలకపాత్ర పోషిస్తున్నాయని పేర్కొన్నారు. అభ్యర్థులు క్రమశిక్షణతో శిక్షణలో పాల్గొని, నేర్చుకున్న నైపుణ్యాలను ఉపాధి రూపంలో మలుచుకోవాలని సూచించారు. భవిష్యత్తులో మరిన్ని శిక్షణ కార్యక్రమాలను జడ్చర్లలో ప్రారంభించేందుకు కృషి చేస్తామనిఎమ్మెల్యే హామీఇచ్చారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కోనేటి పుష్పలత నర్సింహులు,అధికారులు, సెట్విన్ శిక్షకులు, కాంగ్రెస్ నాయకులు, మహిళా అభ్యర్థులు పాల్గొన్నారు.

## సొంతిల్లు ఉంటే ఆ ఆనందమే వేరు..

**- జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్‌రెడ్డి**

**జడ్చర్ల, నవంబర్ 15,ప్రభాతవార్త:** సొంతిల్లు ఉంటే ఆ ఆనందమే వేరని, ఓ భరోసా మనకంటూ ఉంటుందని, రొట్టె తిన్నా కూడా తృప్తిగా ఉంటుందని జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి అన్నారు. ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారులైన బాలు, బుజ్జి దంపతుల్లో సంబురం కనబడుతోందని తెలిపారు. శనివారం జడ్చర్ల మండల పరిధిలోని శంకరయ్య పల్లి తండా లో బాలు, బుజ్జి దంపతులు నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇందిరమ్మ ఇల్లును తన చేతుల మీదుగా ప్రారంభించడం సంతోషకరంగా ఉందన్నారు. అనంతరం బాలు బుజ్జి దంపతులకు శుభాకాంక్షలు తెలిపారు.

## ర్యాగింగ్ సరదా కాదు..నేరం

- కెరీర్‌ను ప్రమాదంలోకి నెట్టే పని చేసుకోవద్దు
- తల్లిదండ్రుల విశ్వాసాన్ని నిలబెట్టాలి
- డీఎస్పీ వెంకటేశ్వర్లు



మాట్లాడుతున్న డీఎస్పీ వెంకటేశ్వర్లు

**మహబూబ్‌నగర్ బ్యూరో, నవంబర్ 15,ప్రభాతవార్త** ర్యాగింగ్ సరదా కాదు నేరం అని, మీ కెరీర్, భవిష్యత్తును ప్రమాదంలోకి నెట్టే పని చేయొద్దని,తల్లిదండ్రుల విశ్వాసాన్ని నిలబెట్టాలని డీఎస్పీ వెంకటేశ్వర్లు సూచించారు. మహబూబ్‌నగర్ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని పాలమూరు యూనివర్సిటీ సమావేశ మందిరంలో యాంటీ ర్యాగింగ్ అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన డీఎస్పీ పోలీస్‌అధికారి వెంకటేశ్వర్లు విద్యార్థులతో విస్తృతంగా చర్చించారు. సీనియర్ విద్యార్థులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ ఫస్ట్ ఇయర్ విద్యార్థులకు ర్యాగింగ్ జరుగుతున్నట్లు తెలిసినా, మీరు ఇబ్బంది పడుతున్నా వెంటనే యాంటీ ర్యాగింగ్ కమిటీ, అధ్యాపకులు లేదా డయల్ 100కు సమాచారం ఇవ్వాలని, భయపడాల్సిన అవసరం లేదని భరోసా కల్పించారు. బాధితుల గోప్యత పూర్తిగారక్షించబడుతుందని,ర్యాగింగ్‌పై కఠిన చట్టపరమైన చర్యలు తప్పవని, భవిష్యత్తు అవకాశాలపై కూడా ప్రభావం ఉంటుందని, పోలీసులు–కళాశాలయాజమాన్యం విద్యార్థుల రక్షణకు ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటారని తెలియజేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ మధుసూదన్ రెడ్డి, మహిళా పోలీస్ స్టేషన్ సిబ్బంది, రూరల్ ఎస్సై విజయ్‌కుమార్ బృందం, అధ్యాపకులు, యాంటీ ర్యాగింగ్ కమిటీ సభ్యులు, సురక్ష కళాబృందం, టీమ్, పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

## ముదిరెడ్డిపల్లి వద్ద అండర్ పాస్ బ్రిడ్జిని ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యేకు వినతి



ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డికి వినతిపత్రం అందజేస్తున్న మల్లేష్ తదితరులు

**రాజాపూర్, నవంబరు 15 ప్రభాతవార్త:** రాజాపూర్ మండలం ముదిరెడ్డిపల్లి గ్రామ జాతీయ రహదారి వద్ద అండర్ పాస్ బ్రిడ్జిని ఏర్పాటు చేయాలని కోరుతూ శనివారం జడ్చర్ల శాసనసభ్యులు జనంపల్లి అనిరుధ్ రెడ్డికి కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు కొస్గి మల్లేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామస్తులు వినతిపత్రం అందజేశారు.ప్రతి రోజు ముదిరెడ్డిపల్లి స్టేజి నుండి చుట్టు ప్రక్కల గ్రామాల ప్రజలు, విద్యార్థులు, వ్యవసాయ పనులకు పోవడానికి రైతులు, ఆటోలు, జీపులు, స్కూలు బస్సులు, ప్రతి ఆదివారం ముదిరెడ్డిపల్లిలో జరిగే సంతకు కూరగాయలను తీసుకొని వచ్చి అమ్మకం, కొనుగోలుదారులు, వివిధ గ్రామాల నుండి నిత్య అవసరాల సరుకులకు తెచ్చే వారు పోలేపల్లి సెజ్ నుండి తిరిగి రావాలంటే ఇబ్బందికరంగా ఉంటుందని వారు ఇచ్చిన వినతిపత్రంలో పేర్కొన్నారు. ఈ విషయమై ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి సానుకూలంగా స్పందించారని, జాతీయ రహదారి అధికారులతో మాట్లాడి ముదిరెడ్డిపల్లి వద్ద అండర్ ప్రోస్ బ్రిడ్జి ఏర్పాటుకు కృషి చేస్తానని హామీ ఇచ్చినట్లు ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ రాజాపూర్ మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు కొస్గి మల్లేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ముదిరెడ్డిపల్లి మాజీ సర్పంచ్ పెంటయ్య, యాదయ్య, కుమార్ తదితరులు ఉన్నారు.

## ఘనంగా సదర్ ఉత్సవాలు

- ఆకట్టుకున్న దున్నపోతు విన్యాసాలు
- హాజరైన ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి, మాజీ మంత్రి లక్ష్మారెడ్డి







సందర్ ఉత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి, మాజీ మంత్రి లక్ష్మారెడ్డి

**జడ్చర్ల, నవంబర్ 15,ప్రభాతవార్త:** జడ్చర్లలో సదర్ ఉత్సవాలు వైభవంగా జరిగాయి. యాదవ సోదరులు పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేశారు. జడ్చర్ కేంద్రంలో యాదవ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన సదర్ సమ్మేళనంలో నేడు జడ్చర్ల శాసనసభ్యులు జనంపల్లి అనిరుధ్‌రెడ్డి,మాజీ మంత్రిలక్ష్మారెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.పండుగసందర్భంగా రంగురంగులపూలతో అలంకరించిన దున్నపోతును ఊరేగింపు నిర్వహించారు. డీజేశబ్దాలు, డప్పులమోతలకు యువకులు ఆడిపాడారు. యాదవ సంఘం జడ్చర్ల కళ్యాణమండపం, ఫంక్షన్ హాల్ కొరకు జడ్చర్ల చవుడమ్మ గుట్టవద్ద 33గుంటలు భూమి కేటాయిస్తున్నట్లు ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి ప్రకటించారు. అందుకు సంబంధించిన ప్రొసీడింగ్ కాపీని యాదవ సంఘం నాయకు లకు అందజేశారు. అదేవిధంగా తన స్వంత నిధులు ఫంక్షన్ హాల్ నిర్మాణానికిరూ.25లక్షలు ఇస్తున్నట్లు ప్రకటించిన వెల్లడించారు.






### గిరిజన సంస్కృతి, సాంప్రదాయాలను కాపాడుకుంటూనే

## దేశ అభివృద్ధిలో భాగస్వాములు కావాలి

(మొదటి పేజీ తరువాయి)

పోరాట భావాలను రగిలించిన తొలి వీరుడు బిర్సా ముండా అని కలెక్టర్ తెలిపారు.నాగర్‌కర్నూలు జిల్లాలోని గిరిజనులకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఆధ్వర్యంలోఅమలుపరుస్తున్న సంక్షేమ పథకాలను ఈ సందర్భంగా కలెక్టర్ దృష్టికి జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి ఫిరంగి తీసుకువచ్చారు. బిర్సా ముండా చిత్రపటాలకు పూలమాలవేసి నివాళులర్పించారు.వివిధ గిరిజన పాఠశాలలకు చెందిన విద్యార్థులు సంప్రదాయ దుస్తులతో గిరిజన సంస్కృతి సంప్రదాయాలను ఉట్టిపడేలా నిర్వహించిన నృత్యాలు ప్రతి ఒక్కరిని ఆకర్షణగా నిలిచాయి. ఈ కార్యక్రమంలో జిల్లా గిరిజన సంక్షేమశాఖ, ఐటిడిఏ అధికారులు, సిబ్బంది, గిరిజనులు ఆయా గిరిజన సంఘాల నాయకులు, విద్యార్థులు, ఉపాధ్యాయులు, గిరిజనమహిళలు తదితరులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో గిరిజన నాయకులు మంగ్య నాయక్, దేశ్య నాయక్, కే రవి, గిరిజన సంక్షేమశాఖల అధికారులు,వార్డెన్లు, ఉపాధ్యాయులు విద్యార్థులు గిరిజన మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## బ్యాంక్ గ్యారంటీ తప్పనిసరి

(మొదటి పేజీ తరువాయి)

ప్రభుత్వం ఆదేశాల ప్రకారం మిల్లింగ్ కెపాసిటీలో పదిశాతం బ్యాంక్ గ్యారంటీ తప్పకుండ ఇవ్వాలని మిల్లర్స్ సమావేశంలో జిల్లా కలెక్టర్ ఆదేశించారు బ్యాంక్ గ్యారంటీ ఇవ్వని మిల్లులకు ఎలాంటి పరిస్థితిలోధాన్యం కేటాయింపు జరగదని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) మధుసూదన్‌నాయక్, జిల్లా పౌరసరఫరాల అధికారి గంప శ్రీనివాస్, ఎన్ఫోర్స్మెంట్‌డిప్యూటీ తహసీల్దార్‌లు, జిల్లారైస్ మిల్లుల అధ్యక్షులు అశోక్, జిల్లాలోని రైస్ మిల్లర్స్ సమావేశంలో పాల్గొన్నారు.

## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ డిగ్రీ తరగతులు ప్రారంభం



మాట్లాడుతున్న డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి సుకన్య

**జడ్చర్ల నవంబర్ 15, ప్రభాతవార్త:** అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ మొదటి సంవత్సరము మొదటి సెమిస్టర్ రెండవ సంవత్సరము మూడవ సెమిస్టర్ మూడవ సంవత్సరము ఐదవ సెమిస్టర్ ఆదివారం నుండి తరగతులు ప్రారంభమని డాక్టర్ బి.ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల జడ్చర్ల ప్రిన్సిపాల్ డాక్టర్ జి సుకన్య సమన్వయకర్త డాక్టర్ బిసదా శివయ్య తెలిపారు. విద్యార్థులు తప్పని సరిగా క్లాసులకు హాజరుకావాలని తెలిపారు.

## బిర్సా ముండా 150వ జయంతి వేడుకలు



**మద్దూరు, నవంబరు15 ప్రభాతవార్త:** ఉమ్మడి మద్దూరు–కొత్తపల్లి మండలం నిర్జింత గ్రామ పంచాయతీ పరిధిలో మహానాయకుడు, ఆదివాసీ వీరుడైన బిర్సా ముండా 150వ జయంతి వేడుకలను శనివారం సంప్రదాయబద్ధంగా,అత్యంత ఘనంగా నిర్వహించారు. గ్రామపంచాయతీ కార్యదర్శి వెంకటేష్ ఆధ్వర్యంలో గ్రామ సభ నిర్వహించి, గ్రామస్థులందరితో కలిసి బిర్సా ముండా చిత్రపటానికి ఘనంగా నివాళులు అర్పించారు. బిర్సా ముండా చేసిన త్యాగాలు, ఆదివాసీ సమాజహక్కుల కోసంఆయన నడిపిన పోరాటాన్ని స్మరించుకుంటూ గ్రామపెద్దలు, అధికారులు ప్రసంగించారు. యువతరం బిర్సా ముండా చూపిన మార్గంలో నడవాలంటూ నాయకులు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో శివప్ప సార్, ఆశా వర్కర్లు, అంగన్‌వాడీ టీచర్లు, డీలర్ పాండు నాయక్, ఫీల్డ్ అసిస్టెంట్ సుధాకర్ రెడ్డి , అంజిలయ్య, శ్రీనివాస్ రెడ్డి, సీతారాం నాయక్, చెన్నూరు కృష్ణారెడ్డి, కావలి దస్తప్ప, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## దిలీప్‌ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి



దిలీప్‌ని పరామర్శిస్తున్న మాజీ ఎమ్మెల్యే మర్రి

**బిజినేపల్లి, నవంబరు 15 ప్రభాతవార్త:** బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి ఎన్.దిలీప్ ఆచారి మాతృమూర్తి నేడనూరి సుభద్రమ్మ మృతితోమాజీ శాసన సభ్యులు మర్రి జనార్దన్ రెడ్డి దిలీప్ కుటుంబ సభ్యులను పరామర్శించారు. శనివారం ఖానాపూర్ గ్రామంలో దిలీప్ నివాసంలో సుభద్రమ్మ చిత్రపటానికి నివాళులర్పించారు. పరామర్శించిన వారిలో మాజీ ఎంపీపీ శ్రీనివాస్ గౌడ్, పార్టీ అధ్యక్షులు పులేందర్ రెడ్డి, రమేష్ గౌడ్, తదితరులున్నారు.

## ఎంపీ అరుణమ్మకు ఘన స్వాగతం



ఎంపి డికె అరుణమ్మకు స్వాగత పలుకుతున్న నాయకులు

**ధన్వాడ, నవంబరు15 ప్రభాతవార్త:** రాష్ట్రపతి ద్రౌపది ముర్మూతో కలిసి సౌతాఫ్రికాలో వారం రోజుల అధికారిక పర్యటనను పూర్తి చేసుకొని మహబూబ్‌నగర్ ఎంపీ డీకే అరుణ హైదరాబాద్‌కు చేరుకున్నారు. భారత రాజ్యాంగ (130వ సవరణ) బిల్లు–2025 జాయింట్ పార్లమెంటరీ కమిటీ ( జెపిసి) సభ్యురాలిగా ఎన్నికైన అనంతరం తొలిసారిగా స్వదేశానికి చేరుకున్న అరుణమ్మకు ఘన స్వాగతం లభించింది.ఈ సందర్భంగా నారాయణపేట జిల్లా ఉపాధ్యక్షులు సుంకు ఉమేష్ కుమార్ పుష్పగుచ్ఛం అందించి ఆమెను అభినందించారు. ప్రజాసేవలో అరుణమ్మ అనుభవం, పార్లమెంటు కార్యకలాపాల్లో ఆమె పాత్ర రాష్ట్రానికి మరింత గౌరవం తీసుకువస్తుందని ఉమేష్ కుమార్ పేర్కొన్నారు. కార్యక్రమంలో ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసులు, జిల్లా నాయకుడు అంజి యాదవ్ తదితరులు పాల్గొన్నారు.